సూర్య
www.suryaa.com
# విలేకరులు కావలెను
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ..
కొత్తగూడెం అర్బన్, కొత్తగూడెం క్రైమ్, పాల్వంచ రూరల్, అశ్వారావుపేట రూరల్
నోట్ : అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
భద్రాద్రి కొత్తగూడెం సూర్య బ్యూరో, సెల్ : 9704743255



సూర్య దినపత్రిక
www.suryaa.com
18వ వసంతంలోకి...






ఆదివారం 24, నవంబర్ 2024 8 పేజీలు





- గ్రామంలో 30 మంది సర్కారు ఉద్యోగులే ?
- సర్కారీ కొలువులకు అడ్డాగా మారిన తాటిగూడెం గ్రామం
- క్రీడల్లోనూ జాతీయస్థాయి క్రీడాకారులను అందించిన గ్రామం
- క్రీడల నిర్వహణలోనూ ఆదర్శప్రాయం

# చిన్న గ్రామం.. ఎందరికో ఆదర్శం

కరకగూడెం: సూర్య (మేజర్ న్యూస్) - గత 40 సంవత్స రాల క్రితం అసలు చదువుకుంటేనే ఆశ్చర్యంగా చూసే రోజులలో ఉన్నత చదువుల నిమిత్తం హైదరాబాదు వెళ్ళి వస్తే చాలు గొప్పవారంటూ కీర్తించే రోజుల్లో తినడానికి సరైన తిండి లేక చదువుకోడానికి రూపాయి కూడా దొరకని పరిస్థితుల్లో తల్లితండ్రులు కూలి పనులు చేస్తూ చదువించడం అనేక రకాల కష్టాలు అనేక రకాల అవమానాలు తట్టుకొని పట్టణాలకు వెళ్లి చదువుకోగలిగారు ఒక ఉన్నత కులానికి చెందిన వ్యక్తికి ప్రభుత్వ ఉద్యోగం వస్తే అబ్బో అనే రోజు లలో ఏటు వంటి ఆస్తి పాస్తులు లేని పేద కుటుంబాలలో ఉద్యోగాలు చేపట్టి ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు... ఇది ఒక పేద గ్రామం అని అందరికీ ఒక చిన్న చూపు ఉండేది. 2వ పేజీలో...

# సూర్య చెప్పిందే నిజమైంది

చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- చర్ల మండల బిఆర్ఎస్ పార్టీలో ముఖ్య నేతలు ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నారు. మండల కమిటీ మార్పుతో వల్ల కొంతకాలంగా మండల పార్టీలో అసంతృప్తి భగ్గుమంటుంది. తమకు ప్రాధాన్యత తగ్గించారని కొందరు ముఖ్యనాయకులు గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ భద్రాచలం ఎమ్మెల్యేతో, కాంగ్రెస్ పార్టీ నాయకులతో టచ్ లో ఉంటున్నారు. ఈ పరిణామాల వల్ల గులాబీ గూటి నుండి వలసలు జరుగుతాయని ముందే ఊహించిన సూర్య దినపత్రిక ముందుగానే "రాజకీయ నాయకుల ర్యాంప్ వాక్" అనే కథనం ప్రచురించింది.




2లో

- హస్తం గూటికి చేరిన బిఆర్ఎస్ నేతలు
- పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి పొంగులేటి
- రేగా నిర్ణయమే రచ్చ రేపిందా?
- కారు ఖాళీ అవబోతుందా?





## వైకల్యం లక్ష్యసాధనలో అడ్డు కావద్దు...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఏ అంశంలోనూ దివ్యాంగులు నిరుత్సాహ పడవద్దు
- దివ్యాంగుల క్రీడా స్ఫూర్తి అందరికీ ఆదర్శం
- దివ్యాంగుల జిల్లా స్థాయి ఆటల పోటీలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

6లో





## శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్న మంత్రి పొంగులేటి





భద్రాచలం,సూర్య (మేజర్‌న్యూస్)- భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారిని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఆలయంలోకి ఆహ్వానించి మంత్రికి వరిపట్టం పెట్టి స్వామి వారి క్షేత్ర విశిష్టతను మంత్రికి వివరించారు. 8వ పేజీలో...






## చెవి, ముక్కు, గొంతు వైద్య సేవలకు..
# డాక్టర్ రాజేశ్








ఖమ్మం టౌన్, సూర్య న్యూస్: ఈ ఎన్ టి సంబంధించి అన్ని సమస్యలు, ఎండోస్కోపీ సేవలు అందిస్తామని ఖమ్మం నగరంలోని ఎన్ ఎస్ పి రోడ్డు లో ప్రముఖ గుడిపూడి చెవి, ముక్కు, గొంతు స్పెషాలిటీ వైద్యులు డాక్టర్ గుడిపూడి రాజేష్ తెలిపారు. ఆస్పత్రిలో అందిస్తున్న సేవల గురించి ఆయన వివరించారు.

2లో

# చిన్న గ్రామం.. ఎందరికో ఆదర్శం

మొదటి పేజీ తరువాయి

కానీ ఈ గ్రామ తల్లితండ్రులు తమ పిల్లలను ఉన్నత స్థితిలో ఉండాలి అని చదువు కోసం ఎంతైనా తగ్గేది లేదని, చదువు సంస్కారం, జీవితం ఇస్తుంది అని మధ్యలో బడి మాన్పించకుండా, ఇంట్లో వెసులుబాటు లేకపోయినా కూలి పనులకు పోయి, పిల్లలకి మంచి చదువును ఇచ్చారు. తాము చదువుకోకపోయినా తమ పిల్లలను విద్యావంతులను చేసి ప్రయోజకులను చేయాలి అనే దృఢ సంకల్పంతో కొలువులు సాధించేలా ప్రోత్సహించారు. ఇంతకి ఆ గ్రామం ఎక్కడో తెలుసా మండల కేంద్రానికి కూటవేతు దూరంలో ఉన్న తాటిగూడెం గ్రామం. ప్రభుత్వ బడుల్లో చదివి యువత ప్రభుత్వ కొలువులు ఎలా సాధించారు?ఆ గ్రామంలో దాదాపుగా 30 మంది ఉద్యోగాలు చేపట్టి విధులు నిర్వహిస్తూ కీర్తి ప్రతిష్ఠలు అందుకుంటున్నారు. నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తు క్రీడలలో కూడా గ్రామం పెట్టింది పేరుగా జాతీయస్థాయి క్రీడలలో కొంతమంది క్రీడాకారులు రాణించారు. ఆ ప్రేరణతో ప్రతి సంవత్సరం వాలీబాల్ క్రీడలను గ్రామంలో నిర్వహిస్తున్నారు గ్రామంలో ఉద్యోగస్తుల చొరవతో యువత అనేక రకాలుగా చైతన్యం పొందుతున్నారు ఆ తాటిగూడెం బిడ్డలపై సూర్య దిన పత్రిక లో అందిస్తున్న ప్రత్యేక కథనం.

### తల్లిదండ్రుల గ్రామస్తుల ప్రోత్సాహం

**(కొమరం వెంకటనారాయణ ఫిజికల్ డైరెక్టర్)**



చిన్నతనం నుండి క్రీడలపై మక్కువతో క్రీడలపై ఆసక్తి పెరిగి చదువుకు దూరం అయ్యే పరిస్థితిలో మా కోచ్ లు క్రీడలతోపాటు చదువుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిస్తేనే అభివృద్ధి చెందుతారు అని పదేపదే చెబితే అప్పుడు మాకు బాగా చదువుకుని ఆదర్శంగా నిలవాలి అనే కసితో బాగా చదివి స్పోర్ట్స్ జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించాను తర్వాత ఫిజికల్ డైరెక్టర్ అయ్యాను అయ్యాను. ఇప్పుడు మా వాళ్ళకు క్రీడలలో ఇతర అంశాల్లో సలహాలు సూచనలు ఇస్తున్నాను క్రీడలలో ఉత్తమ ప్రతిభ ప్రదర్శించే వాళ్లకోసం అనేక వేదికలలో శిక్షణ ఇప్పించాం గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను తయారు చేస్తున్నాం ఇదే చాలు ఈ జీవితానికి విలువ.

### కూలి పనులు చేస్తూ కష్టపడి చదివి ఈ స్థాయికి వచ్చాం

**(కొమరం నాగేశ్వరరావు అటవీశాఖ బీట్ అధికారి)**



చదువుకోవడం చాలా ఇష్టంగా ఉండేది అప్పుడున్న పరిస్థితుల్లో చదువుకునే ఆర్థిక స్తోమత లేక వ్యవసాయ పనులు కూలి పనులు చేస్తూ చదువుపై మక్కువతో కష్టపడి చదువుకొని ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని లక్ష్యం పెట్టుకున్నాను. అప్పుడు నాకు అనిపించింది ఎలాగైనా బాగా చదవాలి అని, అసలు ప్రభుత్వం ఉద్యోగం సాధించాలని లక్ష్యంతో చదివి ఉద్యోగం తెచ్చుకుని ప్రజలకు సర్వీస్ చేస్తున్నాను. అప్పుడు బాగా చదువుకొని ఉన్నత ఉద్యోగం వస్తే ఇంకా గొప్పగా సాయం చేసే అవకాశం ఉండేది మా ఊరిలో నేను ఒక మంచి ఉద్యోగిగా వృత్తిరీత్యా డిపార్ట్మెంట్లో స్థానం సంపాదించగలిగాను.

### చదువు లేకపోతే జీవితం లేదు క్రీడలలో ప్రతిభ కనపరచడం లోనే ఆనందం

**(గొగ్గలి సుధాకర్ . పోలీస్ డిపార్ట్మెంట్)**



కొంతకాలం చదువుకోకుండా ఇంటి వద్ద ఉండేసరికి మమ్మలిని అందరూ తక్కువ చూపు చూసే వారు, క్రీడలలో జాతీయ స్థాయిలో నైపుణ్యం ప్రదర్శించగలిగాను మా గురువుగారు రేగా కాంతారావు గారు అన్ని విధంగా సహకరించడంతో నేను ఈ స్థాయికి రాగలిగాను అప్పుడు మాకు బాగా చదువుకుని ఆదర్శంగా నిలవాలి అనే కసితో బాగా చదివి స్పోర్ట్స్ జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి తరువాత పోలీస్ ఎంపికలలో పోలీసు ఉద్యోగం సాధించాను.వారి ప్రేరణతో మొదలైన గ్రామం ఈరోజు ఇంకా అనేకమంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణిస్తూనే ఆ గ్రామంలోని ఉద్యోగుల సహకారంతో ప్రతి ఏటా వాలీబాల్ క్రీడలను విజయవంతంగా నిర్వహిస్తూ మండలంలోని క్రీడల గ్రామంగా ఖ్యాతి గడిస్తున్న పరిస్థితి దాటిగూడెం గ్రామానికి ఉన్నది.

# డిసెంబర్ 1 వ తేదీన చలో హైదరాబాద్

### మాల సింహ గర్జనను జయప్రదం చేయండి

### మాల మహానాడు రాష్ట్ర సెక్రెటరీ జనరల్ మధుసూదన్ రావు



**కొత్తగూడెం అర్బన్ ,సూర్య(మేజర్ న్యూస్)-** డిసెంబర్ 1 వ తేదీన హైద్రాబాద్ పెరెడ్ గ్రౌండ్స్ లో జరుగు మాలల సింహగర్జన సభకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి భారీగా మాలలు తరలి రావాలని మాల మహానాడు రాష్ట్ర సెక్రెటరీ జనరల్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్ సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ ఎస్.మధుసూదన్ రావు (చిన్ని )పిలుపునిచ్చారు. శనివారం ఎస్ సి, ఎస్ టి ఉద్యోగస్తుల వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం లో పట్టణ అధ్యక్షుడు శనగ ప్రభాకర్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రావు మాట్లాడుతూ ఎస్ సి వర్గీకరణ అంశాన్ని సుప్రీం కోర్ట్, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పునః పరిశీలించాలని, వర్గీకరణను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు ఈ పోరాటం ఆగదని హెచ్చరించారు. డిసెంబర్ 1 వ తారీఖున హైదరాబాద్ లో జరుగు మాలల సింహగర్జన సభకు రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మాలలు హాజరావుతున్నారని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ప్రతి ఇంటి నుండి భారీగా మాలలు తరలి రావాలన్నారు. యువకులు, విద్యార్థులు, మాల ఉప కులాలు, రైతులు, మేధావులు అందరూ వేల సంఖ్యలో తరలి రావాలని, సింహ గర్జనను విజయవంతం చేయాలని కోరారు.అనంతరం సింహగర్జన సభ కరపత్రాలను నాయకులు కార్యకర్తలతో కలసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి, ఎస్ సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కో. కన్వీనర్ కూరపాటి రవీందర్, రాష్ట్ర అధికార ప్రతినిధి మేతిని లక్ష్మి, , జిల్లా అధ్యక్షులు, ఎస్ సి వర్గీకరణ పోరాట సమితి కోశాధికారి సబ్బారాపు నాగేందర్ (బుస్సి ), జిల్లా మహిళా అధ్యక్షురాలు, ఎస్ సి వర్గీకరణ పోరాట సమితి కో. కన్వీనర్ నక్కా సృజన,జిల్లా అధ్యక్షులు, ఎస్ సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కో. కన్వీనర్ మేరుగు అనసూర్య,జిల్లా ఉపాధ్యక్షులు శనగ పుల్లయ్య, జిల్లా మహిళా కార్యదర్శి దారా లక్ష్మి, ఎస్. కృష్ణ, దేవస్వామి, తమ్మారావు, శ్రీనివాస్, సురేష్, నరేష్, కుమార్, రాజయ్య, లాలయ్య, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ బలరాంనాయక్‌కు పితృవియోగం

### సానుభూతి తెలియచేసిన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొట్టి



**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** కారుకొండ రామరం మాజీ సర్పంచ్ భద్రాద్రి జిల్లా సర్పచుల సంఘం అధ్యక్షుడు మాలోత్ బలరాం నాయక్ తండ్రి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ అన్నమాలోత్ వాల్యా నాయక్ స్వర్గస్తు లైయ్యారు. శనివారం విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వరావు, ఆత్మకమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్‌లు లక్ష్మీదేవిపల్లిలోని బలరాం నాయక్ ఇంటికి వెళ్లి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రశాంతి నగర్ మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, లోతువాగు మాజీ సర్పంచ్ రజాక్, బిఆర్ఎస్ నాయకులు మురళి, తదితరులు పాల్గొన్నారు.

# చెవి, ముక్కు , గొంతు వైద్య సేవలకు .. డాక్టర్ రాజేశ్

మొదటి పేజీ తరువాయి

మైక్రో ఇయర్ సర్జరీ (చెవి నుండి చీము కారడం, వినికిడి సమస్యల కోసం)
కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ (పుట్టుకతో చెవుడు, మూగ పిల్లలు , మాటలు వచ్చి పూర్తిగా వినికిడి కోల్పోయిన చిన్న , పెద్దవాళ్ళకు
ఫంక్షనల్ ఎండోస్కోపిక్ సైనస్ సర్జరీ (ముక్కు బ్లాక్, సైనసైటిస్, ముక్కులో పాలిప్స్ వంటి సమస్యలకు)
ఎండోస్కోపిక్ డాక్రోసిస్ట్ రైనాస్టమి (కంటి నుండి నీరు కారడం వంటి సమస్యలకు)
ఎండోస్కోపిక్ స్కల్బేస్ సర్జరీ (బ్రెయిన్ ద్రవం ముక్కు నుండి కారడం, పిట్యూటరి, ముక్కు సంబంధించిన ట్యూమర్ సమస్యలకు
వాయిస్ సర్జరీ (వోకల్ కాడ్ పాలిప్స్, సిస్ట్, వోకల్ కాడ్ ప్యాలసి లాంటి సమస్యలకు)
బ్రాంకోస్కోపి, ఈసోఫ్యాగో స్కోపి (చేప ముల్లు, రూపాయి కాయిన్, శనగ గింజలు లాంటివి ఇరుక్కున్నప్పుడు తీయబడును)
ఎయిర్వే సర్జరీ (చిన్న పిల్లలకు, పెద్దవాళ్ళకు గాలి తీసుకోవడం ఇబ్బందిగా ఉన్నప్పుడు)
గురక, స్లీప్ యాప్నియా సమస్య చూడబడును. థైరాయిడ్ , లాలాజలం గ్రంథి లేదా ఇతర మెడవాపులకు శస్త్ర చికిత్స చేయబడును. టాన్సిల్స్ మరియు ఎడినాయిడ్ వంటి సమస్యలకు అత్యాధునిక పద్ధతిలో కాబ్లేటర్ వంటి పరికరాలతో శస్త్ర చికిత్స చేయబడును.
సెప్టొరైనోప్లాస్టీ (ముక్కు వంకరను శస్త్ర చికిత్స ద్వారా సరిచేయబడును

# సూర్య చెప్పిందే నిజమైంది

మొదటి పేజీ తరువాయి

సూర్య చెప్పినట్టే శనివారం రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, మహబూబ్ ఎంపి పోరిక బలరాం నాయక్ ల సమక్షంలో చర్ల మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకులు హస్తం గూటికి చేరారు. గోదావరి పరివాహక ప్రాంతంలో పట్టున్న నాయకులు మాజీ మండల కార్యదర్శి పోలిన లంకరాజు, కార్మిక నాయకుడు ఇర్ప వసంత్, తేగడ, గొమ్ముగూడెం గ్రామ పంచాయతీలలో పట్టున్న పోట్రు బ్రహ్మానంద రెడ్డి, చర్ల నుండి ముమ్మినేని అరవింద్, కేశవాపురం గ్రామ పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ గోసుల మురళి, గొమ్ముగూడెం మాజీ సర్పంచ్ పొడియం మురళి లు బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. వీరితో పాటు కారం నరేష్, రావుల సతీష్, ఇర్ప శివాజీ, నెర్రబోయిన చంద్రశేఖర్, కొండి వెంకటేష్ లు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇన్నాళ్లు మండలంలో బిఆర్ఎస్ పార్టీకి మూల స్తంభాలుగా వ్యవహరించిన ముఖ్య నాయకులను పక్కనబెట్టి నూతన కమిటీని ఎంపిక చేసిన జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు నిర్ణయం వల్ల అతి త్వరలో పెద్ద ఎత్తున కార్యకర్తలు బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరనున్నారని సమాచారం. అదే జరిగితే చర్ల మండలంలో కారు దాదాపుగా ఖాళీ అవుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పార్టీ శ్రేణుల అభిప్రాయాలను తెలుసుకోకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం వల్లనే నాయకులు వలస బాట పడుతున్నారని దిశానిర్దేశం చేసే నాయకులు వెళ్ళిపోతే తమ పరిస్థితి ఏమిటని కార్యకర్తలు ఆందోళన చెందుతున్నట్లు సమాచారం. కాగా ప్రజాక్షేత్రంలో పట్టున్న నాయకులు చేరడంతో మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అయిందని చెప్పవచ్చు. అయితే దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీనే అంటిపెట్టుకుని ఉన్న సీనియర్ కాంగ్రెస్ నేతలు ఈ నూతన చేరికల వల్ల పార్టీకి ఒరిగేదేమీ లేదని, ప్రస్తుతం కాంగ్రెస్ లో చేరిన వారందరూ స్వలాభం కోసం, పదవుల కోసం, ఇసుక రీచుల కోసమే చేరారనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారనే ప్రచారం మాత్రం జోరుగా సాగుతోంది.

# ఈ నెల 30 న జరిగే తుడుందెబ్బ జిల్లా మహాసభను జయప్రదం చేద్దాం...



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) –** ఈ నెల 30 న జరిగే తుడుందెబ్బ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని జిల్లా కన్వీనర్ సనప కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం కొత్తగూడెంలో జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 30 న జిల్లా కేంద్రంలో జరిగే ఉమ్మడి ఖమ్మం జిల్లా మహాసభకు రాష్ట్ర కమిటీ సభ్యులు హాజరు అవుతారని ఆదివాసీ సమస్యలు, ఆదివాసీ చట్టాలపై ప్రసంగం అవగాహన కార్యక్రమం ఉంటుందన్నారు. కావున ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి వివిధ మండలాల నుండి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, విద్యార్థి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలునిచారు. ఈ కార్యక్రమంలో కల్తీ రామ్‌ప్రసాద్, పాయం లక్ష్మీ నర్సు, ఈసల రాంబాబు, కల్తీ లక్షన్, ఈసం భాస్కర్, కురసం లక్ష్మణనర్సు, సూర్నపక మురళీ, మాడె రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్య సాయిబాబా జన్మదిన వేడుకలు



**దమ్మపేట, సూర్య (మేజర్న్యూస్ ) –** మండల కేంద్రంలోని గాంధీ బొమ్మ సెంటర్లో ఉన్న సత్యసాయి బాబా భజన మందిరంలో సత్య సాయి బాబా 99 జన్మదిన వేడుకలు భజన మందిర్ కమిటీ కన్వీనర్ పసుమర్తి వీరేశ్వర ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమా సహిత సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతములు నిర్వహించారు. అనంతరం భారీ కేకును కట్ చేసి సత్యసాయిబాబా కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భక్తులు భారీగా జ్యోతులు వెలిగించారు అనంతరం కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో సత్యసాయి భక్తులు పాల్గొన్నారు.

## ఐఎన్ టియుసి కృషి ఫలితమే రిటైర్డ్ కార్మికులకు పిఎల్ఆర్ బోనస్

### ఐఎన్టియుసి సెంట్రల్ సెక్రెటరీ కాజా గౌస్ మొయినుద్దీన్



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ కృషి మూలంగానే సింగరేణి విశ్రాంత కార్మికులకు పిఎల్ఆర్ బోనస్ వచ్చిందని యూనియన్ సెంట్రల్ సెక్రెటరీ హాజగౌస్ మైనింగ్ పేర్కొన్నారు. ఈనెల 27వ తేదీన రూ 93,750 ఇటీవల రిటైర్డ్ అయిన ప్రతి కార్మికుని ఖాతాలో జమ కానున్నదని ఆయన తెలిపారు. కార్మికుల హక్కులు, సమస్యల సాధనలో యూనియన్ ముందుండి పోరాడుతుందని, ప్రతి ఏటా పి ఎల్ ఆర్ బోనస్ ఆలస్యం జరిగేదని, సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ విజ్ఞప్తి మేరకు యజమాన్యం స్పందించి ఇటీవల రిటైర్డ్ అయినా కార్మికులకు బోనస్ అందించడంలో ప్రధాన పాత్ర వహించిందని పేర్కొన్నారు. కార్మికుల పక్షాన ఉండి పోరాడే ఐఎన్టియుసికి ప్రతి కార్మికుడు మద్దతు తెలిపి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పట్వారి గూడెం గ్రామ ఆలయానికి రూ 17,500 లు అందించిన కొత్తూరు విజయ్ పావని దంపతులు..



**దమ్మపేట, సూర్య (మేజర్న్యూస్) –** మండలపరిధిలోని పట్వారి గూడెం గ్రామంలో ఎంతో వైభవంగా నిర్మిస్తున్న అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయానికి సత్తుపల్లి పట్టణానికి చెందిన కొత్తూరు విజయకుమార్ పావని దంపతులు ఆలయ నిర్మాణంలో భాగంగా గేట్లు ఏర్పాటు కోసం రూ 17,500లను విరాళంగా అందించారు. ఆలయ నిర్మాణం కోసం ప్రాంతాలకు అతీతంగా విరివిరిగా విరాళాలు అందించి ఆలయ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పూనుకోవాలని విజయ్ పావని దంపతులు భక్తులను కోరారు. కాగా విజయ్ పావని దంపతులు దమ్మపేట మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు కుమార్తె అల్లుడు కావటం విశేషం. ఆలయ గేటు ఏర్పాటుకు ఆర్థికంగా విరాళాన్ని అందించిన కొత్తూరు విజయ్ పావని దంపతులను గ్రామ పెద్దలు అభినందించారు.

## ఘనంగా సత్య సాయిబాబా జయంతి వేడుకలు..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్న్యూస్)–** మండల కేంద్రంలోని జంగాల వంశీకృష్ణ ఇంటిలోని గురుపీఠం వద్ద పుట్టపర్తి సాయిబాబా 99వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్య సాయిబాబా భక్తులు ఉదయం గ్రామంలో బాబా చిత్రపటంతో సాయి నామస్మరణతో నగర సంకీర్తన నిర్వహించారు. సాయంత్రం గురు పీఠం వద్ద దీపోత్సవం నిర్వహించి, బాబా గారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భజనలు భక్తి పాటలు ఆలపించి, అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి బాబా భక్త బృందం జంగాల సువర్ణ లక్ష్మి, పోతురాజు బాలయోగి, వీరబోయిన నాగేశ్వరావు, వీరబోయిన వెంకటేశ్వర్లు, గొళ్ళ పుల్లారావు, చిల్లపల్లి వెంకటేశ్వరరావు, కంచర్ల శేషగిరిరావు కొదుమూరి మోహన్రావు, మహిళా భక్తులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి

### షేక్ యాకుబ్ షావలి రాష్ట్ర అధ్యక్షులు



**ఇల్లందుటౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని, సింగరేణిలో పెనాల్టీలు రద్దుచేయాలని ప్రగతిశీల సింగరేణి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ (టియుసిఐ) రాష్ట్ర శాఖ అధ్యక్షులుయాకూబ్ షా వలి కోరారు. శనివారం ఇల్లందు బ్రాంచ్ కమిటీ సమావేశం కే. వెంకటబాయ్ అధ్యక్షతన ఎల్లన్న భవన్లో జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు యాకూబ్ షావలి మాట్లాడుతు బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న 30 వేల మంది, కాంట్రాక్ట్ కార్మికులు 56 డిపార్ట్ మెంట్ లలో నామమాత్రపు వేతనాలతో పని చేస్తున్నారని తెలిపారు. గత ఏడు సంవత్సరాల నుండి సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచలేదన్నారు. కాంగ్రెస్ గవర్నమెంట్ కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం శీతాకాలం శాసనసభ సమావేశాలలో కార్మికుల వేతనాలు, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం, కోల్ ఇండియాలో అమలవుతున్న, సింగరేణిలో అమలు చేసే విధంగా హైపవర్ కమిటీవేతనాలు, జీవో నెంబర్ 22 కు గెజిట్ చేసి వేతనాలపై పెంపు నిర్ణయం తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ఒత్తిడి చేసేందుకు, పిఎస్సి డబ్ల్యుయు రాష్ట్ర కమిటీ కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై నవంబర్ 4 నుండి డిసెంబర్ 10 వరకు దశల వారి ఆందోళనకు పిలుపునిచ్చిందన్నారు. డిపార్ట్ మెంట్, అధికారులకు కార్మికుల సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని ఆందోళన చేసి ఇవ్వాలని, ఒకటి నుంచి ఐదు వరకు కోల్ బెల్టు ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వాలని 5 నుండి 10 వరకు జిఎం పిఓ కార్యాలయం ముందు ధర్నాలు జరపాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో టియుసిఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి వేముల గురునాథం, బ్రాంచి అధ్యక్ష కార్యదర్శి కే వెంకట భాయ్, కొత్తపల్లి రఘు, రాష్ట్ర నాయకులు మూడు సంజీవ్ బ్రాంచి కమిటీ నాయకులు ధనాలశామంత్, రామకృష్ణ బాలు, ఉపేందర్ రమేష్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మాలల సింహగర్జనకు భారీగా తరలిరండి

### మాల మహానాడు మండల అధ్యక్షుడు బడుగు శంకర్



**చంద్రుగొండ సూర్య(మేజర్న్యూస్)–** డిసెంబర్ 1వ తేదీన హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్లో నిర్వహించ తలపెట్టిన మాలల సింహగర్జనను మండలంలో ఉన్న మాలలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని చంద్రుగొండ మాల మహానాడు మండల అధ్యక్షుడు బడుగు శంకర్ పిలుపునిచ్చారు. శనివారం చంద్రుగొండ మండల కేంద్రంలో మాలల సింహగర్జన వాల్ పోస్టర్స్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుమతిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను మాల మహానాడు తరపున తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. అన్నదమ్ముల కలిసి ఉన్న తమ మధ్య ఈ వర్గీకరణ చిచ్చు పెట్టిందన్నారు. దానిని వ్యతిరేకిస్తూ డిసెంబర్ ఒకటవ తేదీన హైదరాబాద్లో మాలల సింహగర్జన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావున మండలంలో ఉన్న మాలలు అందరూ భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. మాల మహానాడు డిమాండ్స్ తెలంగాణ రాష్ట్రం మొదలుపెట్టిన ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వెంటనే నిలిపి వేయాలన్నారు. ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగుల వివరాలను కులాల వారీగా బహిర్గతం చేయాలన్నారు. దేశంలో బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేసే ప్రక్రియ ఇంతవరకు ఎందుకు ప్రారంభించ లేదో కేంద్ర ప్రభుత్వం అలాగే బిజెపి పార్టీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు దాసరి రామారావు, తలారి నాగరాజు, ఇల్లంగి బాలకృష్ణ, తంబళ్ల మంగయ్య, బడుగు గణేష్, తలారి వెంకటేశ్వర్లు చిన్న ఎల్లయ్య, తలారి రాంబాబు, సురేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## జిఎం జాన్ ఆనంద్ను ఘనంగా సన్మానించిన రన్స్ అండ్ గోల్స్ 24 వాకర్స్ క్లబ్





**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) –** ఇల్లందు సింగరేణి చీఫ్ జనరల్ మేనేజర్ జిఎం జాన్ ఆనంద్ ను శనివారం రన్స్ అండ్ గోల్స్ స్టేడియం 24 క్లబ్ ఆధ్వర్యంలో వాకర్స్ పాలెపు ఆనంద్, షేక్ యాకుబ్ షావలి, మాజీ ఎంపీటీసీ చాట్ల గణపతి,ఆర్ బి జనార్ధన్,రాజు పాసి, ఉడుత ఐలయ్య,కలవల రాజారాం, ప్రభునాద్ యాదవ్లు పూలమాలవేసి శాలువా కప్పి సత్కరించారు. మెమొంటో ఇచ్చి అభినందించారు. అనంతరం జరిగిన సభలో షేక్ యాకబ్ షావలి కమిటీ సభ్యులు మాట్లాడుతూ సింగరేణిలో మొదటి స్టేడియం రన్స్ అండ్, గోల్స్ జిఎం ఆనంద్ చొరవ తీసుకొని వాకింగ్ ట్రాక్, లైటింగ్ ఏర్పాటు చేశారన్నారు. ఇల్లందు బొగ్గుకు పుట్టినిల్లు అయిన ఇల్లందులో, మొట్టమొదటిసారిగా 1965, 66 సంవత్సరంలో స్టేడియంను ఏర్పాటు చేసిన సింగరేణి యాజమాన్యం కాల క్రమేన దాని బాగోగులు కూడా మరిచారన్నారు. ఎంతోమంది, ఆర్మీ నావి పోలీస్ తదితర, ఫిట్నెస్ సాధన చేసి ఉద్యోగాల కోసం ఈ రన్స్ గోల్స్, స్టేడియం గ్రౌండ్ ఉపయోగపడ్డదని, జియం జాన్ ఆనంద్ ఇల్లెందుకు బదిలీపై వచ్చిన తర్వాత, వారు రెగ్యులర్గా ఈ గ్రౌండ్లో వాకింగ్ చేసేవారని అన్నారు. జిఎం ఆనంద్ అపాయింట్మెంట్ కూడా ఇక్కడే ఇల్లందు 83లో జరగడం, తిరిగి రిటైర్మెంట్ కూడా ఇక్కడే నవంబర్ 30న జరుగు తుండడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. సీనియర్ వాకర్స్ ఈ గ్రౌండ్ వాకింగ్ ట్రాక్, లైటింగ్ గురించి వారి దృష్టికి తీసుకుపోగా వారు ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఈ గ్రౌండ్లో కరెంటు పోల్స్,డూమ్ లైట్స్ వేయించి వాకర్స్ కి ట్రాక్ వేయించారన్నారు. అనంతరం గ్రౌండ్ కి, వాకర్స్, శటిల్, ఆడే వారు ఎక్కువ మంది రావడం వల్ల,షటిల్ కోర్టు, ఒకటే ఉండడంవల్ల వెయిటింగ్లో ఉండవలసి వస్తుందన్నారు. రెండవ షటిల్ కోర్టుకు పోల్స్ వేయించాలన్నారు. ఈగ్రౌండ్లో, ఓపెన్ జిమ్, మంజూరు చేయాలన్నారు. మూత్రశాలలు నిర్మాణం చేసి ఉన్నాయి కానీ వాటికి ఇంకా డోర్స్ బిగించలేదని,లైటింగ్, వాటర్ సదుపాయం కల్పించే విధంగా చేసి గ్రౌండ్లో, వాకర్స్ కి,ఉపయోగ పడేలా చేయలన్నారు. జి.యం ఆనందుకు గ్రౌండ్ సమస్యలను చూపిస్తూ త్వరగతిన ఆ సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ మోహన్ రావు, టివి, మహేష్, సుధాకర్, రఫీ, ప్రకాష్,కే శంకర్ బాబు, విమలారెడ్డి, రాజేందర్, మల్లేష్, సత్యం,ఇంద్ర, అశోక్, రాందాస్, ఖాదర్,ఖాజా, రాజేందర్, సతీష్, బత్తిని సత్యనారాయణ, శంకర్, రషీద్, యాకయ్య, జగదీష్, నరసింహ రావు అడ్వకేట్ బిక్షపతి, మధుకర్, ఎస్డి కరీం తదితరులు, వాకర్స్ పాల్గొన్నారు.

# సిపిఎం మండల కార్యదర్శిగా బత్తుల వెంకటేశ్వర్లు

## రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నిక



**బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్)-** బూర్గంపాడు మండల సిపిఎం కార్యదర్శిగా బత్తుల వెంకటేశ్వర్లు రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తొమ్మిదో మహాసభలో ఈ మేరకు ఎన్నికను ప్రకటించారు. సారపాకలోని పార్టీ కార్యాలయ బర్ల తిరపతియ్య నగర్, గుం డం గట్టు అప్పారావు ప్రాంగణంలో నిర్వహించిన సిపిఎం బూర్గంపాడు 9వ మహాసభలో 11మంది తో నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నుకున్నారు. మం డల కమిటీ మహాసభలో ప్రతినిధులు సమక్షంలో బత్తుల వెంకటేశ్వర్లు తిరిగి రెండోసారి మం డల కార్యదర్శిగా ఏకగ్రీవ ఎన్నికయ్యారు. మహా సభ మండల కమిటీ ప్రక్రియలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి ల సమీక్షంలో సిపిఎం బూర్గంపాడు మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శితో పాటు పదిమందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

### తీర్మానాలకు ఆమోదం తెలిపిన 9వ మహాసభ

మూడు సంవత్సరాల కాలంలో విజయాలతో పాటు ఎదుర్కొన్న సమస్యలు తోపాటు సుదీ ర్ఘంగా చర్చించిన మహాసభ భవిష్యత్తు బూర్గం పాడు మండల అభివృద్ధి కోసం మహాసభ పలు తీర్మానాలను ఆమోదించింది. ఈ సందర్భంగా బూర్గంపాడు మండల అభివృద్ధి కోసం పాండు రంగాపురం నుండి సారపాక మోతే మీదుగా భద్రాచలం కొవ్వూరు మీదుగా రైల్వే మార్గాన్ని నిర్మించాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ రోజు కూలి రూ 600 ఇవ్వాలని, అడిగిన ప్రతి ఒక్క రికి పని కల్పించాలని తీర్మానించారు. అలాగే కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను, నాలు గు కోడ్ల చట్టాలను రద్దు చేయాలని,గోదావరి వరద ముంపు గ్రామాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఇరవెండి నుండి బూర్గం పాడు వరకు కరకట్ట నిర్మించాలని,సాగు,పోడు భూములకు రైతులకు పట్టాలు ఇవ్వాలని, ఐటీ సీ పిఎస్పీడీలో స్థానికులకు ఉద్యోగం ఇవ్వాలని,స్థానిక సమస్యలను వెంటనే పరిష్కారం దిశగా ప్రభుత్వం చేపట్టాలని మహాసభలో తీర్మానిం చారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అ మలు చేయాలని, రైతులకు రూ 2 లక్షల రుణ మాఫీ ఎటువంటి షరతులు లేకుండా మాపి చేయాల ని ప్రతినిధి బృందం తీర్మానానికి ఆమోదం పలి కారు. బూర్గంపాడు మండలంలో ఉన్న విద్య, వైద్యం, ప్రజా పాలన సమస్యలు పైన పెద్ద ఎత్తు న సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు చేయడా నికి ప్రతినిధులు అందరూ ఆమోదించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పాండ వుల రామనాథం, రాయల వెంకటేశ్వర్లు, పాపి నేని సరోజన, ఎస్.కె అబీదా, భయ్యా రాము, కనకం వెంకటేష్ ,గుంటుక కృష్ణ, దామోదర్ రెడ్డి, కందుకూరి నాగేశ్వరావు ,బండారు రాకేష్, పాల్గొన్నారు.

# ఏరియాలో సింగరేణి ఆల్ ప్ ప్రవేట్ సెక్యూరిటీ గార్డ్ష్ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్





**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్ లో సింగరేణి ఆల్ ప్ ప్రవేట్ సెక్యూరిటీ గార్డ్స్ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ ను శనివారం నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో అన్ని ఏరియాలో ప్రవేట్ సెక్యూరిటీ గాడ్స్ పాల్గొన్నారు. సింగరేణి సౌజన్యంతో గ్రౌండ్ ఇతర ఫెసిలిటీసీ ఇవ్వడం జరిగింది. ఆర్గనైజేషన్ రవిచంద్ర, ఈశ్వర్ సింగరేణి యాజమాన్యానికి యూనియన్ ప్రతినిధులకు, టోర్నమెంట్‌కు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీరాంపూర్ ఏరియా రన్నారుగా, కార్పొరేట్ ఏరియా విన్నారుగా నిలవడం జరిగింది. టోర్నమెంట్ కు ముఖ్య అతిథులుగా ఏఐటి యుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గట్టయ్య, ఐఎన్‌టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, పాల్గొని క్రీడాకారులను ఆర్గనైజర్స్ ని అభినందిస్తూ ప్రతి సంవత్సరం ఇదే విధంగా నిర్వహించాలని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా నిలవాలని, సింగరేణిలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు.. రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జ్ఞాపికలను రజాక్ రన్నర్ ,విన్నర్స్ సెక్యూరిటీ క్రీడాకారులకు కు అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో నాయకులు, క్రీడాకారులు మోహన్ రెడ్డి, రాంబాబు , సంపత్ కుమార్ , భాష,శాంతమూర్తి ,ఈశ్వర్, రవిచంద్ర, ఈశ్వర్, అర్జున్, అన్ని ఏరియాల క్రీడాకారులు పాల్గొన్నారు.

# విద్యాలయంలో వంటకాల ఘుమఘుమలు

### వాణీ విద్యానికేతన్‌లో ఫుడ్ ఫెస్టివల్

### ఉత్సాహంగా పాల్గొన్న తల్లులు

### కార్తీక మాసం సందర్భంగా విన్నూత్న కార్యక్రమం









**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)-** చర్ల మండల కేంద్రంలోని వాణీ విద్యా నికేతన్ సాంప్రదాయ వంటకాల ఘుమఘుమలతో గుబాళించింది. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని చర్ల మండల కేంద్రంలోని వాణీ విద్యానికేతన్ విద్యాలయంలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. విద్యార్థుల తల్లులు చేసిన ఘుమఘుమలాడే రుచికరమైన వంటకాలు ఈ ఫుడ్ ఫెస్టివల్ లో ప్రదర్శించారు. తెలుగువారికే ప్రత్యేకమైన వంటకాలు పులిహోర, పూర్ణం బూరెలు, చిత్రాన్నం, వెజిటబుల్ బిర్యానీ వంటి వంటకాలతో పాటు పిల్లలు ఎంతో ఇష్టంగా తినే ఫ్రూట్ సలాడ్, కాజాలు, కజ్జికాయలు, చక్కలు గులాబ్ జామూన్, తెలంగాణాకే ప్రత్యేకమైన సజ్జ బూరెలు వంటి పిండివంటలు ప్రదర్శించి ఆ వంటకాల పోషక విలువలను వివరించారు. ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన హోమియోపతి వైద్యురాలు డాక్టర్ పూజ, గృహిణి తుమ్మల రమ, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నరేందర్ లు మాట్లాడుతూ ఇటీవలి కాలంలో పిల్లలు, పెద్దలు జంక్ ఫుడ్ కి అలవాటై అనారోగ్యం పాలవుతున్నారని, సాంప్రదాయ వంటకాలను మర్చిపోతూ మార్కెట్లో రకరకాల రసాయనాలు, రంగులు కలిపి ఆకర్షణీయంగా తయారు చేసే ఆహారపదార్థాలను తినడానికి ఎగబడుతూ అనారోగ్యం కొని తెచ్చుకుంటున్నారన్నారు. సాధ్యమైనంత వరకూ ఇంట్లో తయారుచేసిన ఆహార పదార్థాలను తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. భావితరాలు సాంప్రదాయ వంటకాలను గూగుల్ లో వెతికే పరిస్థితుల కల్పించ వద్దని హితవుపలికారు. విన్నూత్నమైన ఆలోచనతో తెలుగు ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించిన వాణీ విద్యా నికేతన్ ప్రిన్సిపల్ మైనేని పద్మజ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో 54 మంది 120 రకాల వంటకాలు చేసారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందిన నరెడ్ల జ్యోతిర్మయి, కవ్వాల రజిత, చింతలపూడి వరలక్ష్మి లకు నగదు బహుమతి, పాల్గొన్న వారందరికీ తాంబూలం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినులు రత్న, జ్యోతి, ప్రసన్న, విద్యార్థుల తల్లిదండ్రులు, వైద్య సిబ్బంది ఎంవిఆర్ ప్రసాద్, ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు శెట్టి ప్రసాద్, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రత్యేక అధికారిగా టి అరుణ భారతి బాధ్యతల స్వీకరణ..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ టి అరుణ భారతిని మండల ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడంతో ఆమె శనివారం మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ప్రత్యేక అధికారిని ని ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి, కార్యాలయ సిబ్బంది సాదరంగా ఆహ్వానం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని, మండల అభివృద్ధికి పలు పార్టీల నాయకులు, ప్రజలు సహకరించాలని కోరారు.

# వైభవోపేతంగా బాలాజీ కల్యాణం..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన వైష్ణవాలయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం స్వామివారి కళ్యాణం వైభోపేతంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి సుప్రభాత సేవ, అభిషేకం, పుష్పర్చన, అష్టోత్తరం, గోత్రనామార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం ప్రసాదాచార్యులు శ్రీదేవి భూదేవితో వేంకటేశ్వర స్వామి కల్యాణాన్ని సంప్రదాయ రీతిలో మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో జరిపించారు. స్వామివారి కల్యాణం తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల భక్తులు విచ్చేసి, కలియుగ దైవాన్ని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

# సిపిఎం మండల కార్యదర్శి గా మచ్చా ఏకగ్రీవ ఎన్నిక



**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)-** సిపిఎం చర్ల మండల నూతన కార్యదర్శిగా మచ్చ రామారావు ఎన్నికయ్యారు. చర్లలో జరిగిన పార్టీ తొమ్మిదవ మండల మహాసభలో కార్యదర్శితో పాటు మరో 13 మంది మండల కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శనివారం బిఎస్ రామయ్య భవన్ లో నిర్వహించిన సమావేశంలో నూతన కార్యదర్శి మచ్చ రామారావు మాట్లాడుతూ మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటాలను నిర్వహిస్తామని అన్నారు.



ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై రానున్న కాలంలో ప్రజలను సమీకరించి సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. పార్టీ శ్రేణులు గ్రామస్థాయిలోని సమస్యలపై అద్యయనం చేయాలని కోరారు. తొమ్మిదవ మండల మహాసభలో చేసిన తీర్మానాలను మండల కమిటీ ఆమోదం తెలుపుతున్నట్లు ప్రకటించారు. పోడుభూములకు త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించేలా ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామన్నారు. సీతమ్మసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణంతో భూములు కోల్పోతున్న కోరెగడ్డ లంక భూముల నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించే వరకు ఉద్యమం కొనసాగిస్తామని వెల్లడించారు. ఒడ్డిపేట, చింతగుప్ప చెక్ డ్యాంల నిర్మాణాలను చేపట్టి రైతులను సాగునీరు అందించేలా తమ వంతు కృషిచేస్తామన్నారు. ఈ సమావేశంలో మండల మండల కమిటీ సభ్యులు కారం నరేష్, పొడుపుగంటి సమ్మక్క, తాటి నాగమణి, బందెల చంటి, దొడ్డి హరినాగ వర్మ, పామర్ బాలాజీ, బి నవీన్, పాయం రాధాకుమారి, విజయశీల, శ్యామల చంద్రం, ఊడుగుల షారోన్, వరలక్ష్మి పాల్గొన్నారు.

# నేడు పాల్వంచలో " సంఘం శరణం గచ్ఛామి" నాటక ప్రదర్శన



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** పాల్వంచ పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నెహ్రూ నగర్ కేఎల్‌ఆర్ కళాశాల రోడ్డులో హైదరాబాద్ అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారిచే సంఘం శరణం గచ్ఛామి నాటక ప్రదర్శన ఆదివారం జరుగుతుందని పాల్వంచ ఎస్సీ ఎస్టీ జాతీయ పోరాట సమితి పేర్కొంది. సింగరేణి ఎస్సీ ఎస్టీ హక్కుల సంఘం ఉద్యోగులచే సమర్పించబడుతున్న ఈ నాటకం అంబేద్కర్ జీవితం పై ప్రధాన ఘట్టాలను ప్రదర్శించే విధంగా ఉంటుందని పేర్కొంది. నాటకం సాయంత్రం 6:30 గంటలకు ప్రారంభమవుతుంది అని సంఘం నాయకులు కాల్వ దేవదాస్ , కాల్వ భాస్కర్, కాలువ ప్రకాష్ , వెంకటప్పయ్య, ఎలుక రామస్వామి తదితర నాయకులు తెలిపారు. పట్టణ పరిధిలోని కవులు, కళాకారులు, అభ్యుదయవాదులు, అందరూ ఈ నాటక ప్రదర్శన తిలకించి, కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

## -మండల విద్యాశాఖాధికారి కే.వి.శైలజ



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన మధ్యాహ్న భోజనం అందించాలని మండల విద్యా శాఖ అధికారి కె.వి శైలజ లక్ష్మి పేర్కొన్నారు. శనివారం వేణుగోపాల్ నగర్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి విద్యార్థుల మధ్యాహ్న భోజనం పరిశీలించారు. అదేవిధంగా వంటగది, వంట పాత్రలు, పాఠశాల పరిసరాలు, మరుగుదొడ్లు మొదలగు వాటిని పరిశీలించి మధ్యాహ్న భోజన వర్కర్లకు తగు సూచనలు చేశారు. అదేవిధంగా విద్యార్థులను వివిధ అంశాలలో పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. విద్యార్థులు క్రమం తప్పకుండా ప్రతిరోజు పాఠశాలకు హాజరుకావాలని పేర్కొన్నారు. పాఠశాల నిర్వహణ, ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల ప్రగతిని సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిపూడి శ్రీనివాసరావు , కే హైమావతి, సి ఆర్ పి లు డి మానస ,బాలకృష్ణ, మధ్యాహ్న భోజన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జారండ్ గెలుపుతో వైరా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు



వైరాసూర్యమేజర్ న్యూస్::

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో జారండ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపును హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి మాజీ మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, రాంపూడి రోశయ్య, మిట్టపల్లి నాగి, బోళ్ల గంగారావు , కన్నెగంటి నాగేశ్వరరావు, బీడీకే రత్నం ,పనితి సైదులు, కొల్లి రమేష్, ధర్నా శేఖర్, ఎస్.కె అన్వర్, బండారు నాగరాజు, పోటు మధు, శీలం చంద్రశేఖర్ రెడ్డి, వాడపల్లి రామారావు, బత్తుల శ్రీను, మల్లు రామకృష్ణ,ఇమ్మడి రామారావు,కనుగంటి హుస్సేన్,అడుసు మల్లి గణేష్, వన్నా పరుపు ఏడుకొండలు, ప్రసాదు చింతనిపు ప్రసాద్, తెల్లూరి వీరయ్య, ఉయ్యూరు నాగేశ్వరరావు, పెదపోలు లక్ష్మయ్య, నారపోగు రవి,వేల్పుల భరత్, బండారు తిరుపతిరావు, నరవనేని అశోక్,మూడుముంతల సైదులు, వేముల కుమార్, బత్తుల హనుమంతరావు, ముత్యాల కోటేశ్వరరావు, తోటకూర నాగరాజు,చిలక సైదులు మూడుముంతల ఉదయ్, మూడముంతల అనిల్,తోటకూర వీరబాబు, ఎస్.కె ఖాసీం మోదుగు శ్రీహరి మోదుగు వెంకటి, కాకాటి ఏసు, కారుమంచి ప్రభాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# శంభయ్య పార్థివ దేహానికి పూ లామలలు వేసి నివాళులు అర్పించిన కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండలం వెల్లటూరు గ్రామం తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధికార ప్రతినిధి మేళ్లచెరువు కృష్ణ బాబు అన్న తండ్రిగారైన మేళ్లచెరువు శంబయ్య స్వర్గస్తు లైన విషయం తెలిసి చింతిస్తూ వెంటనే తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ వెల్లటూరు గ్రామం వెళ్లి మేళ్లచెరువు కృష్ణ బాబు మాదిగ అన్న కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధికార ప్రతిని సగ్గుర్తి కోటేశ్వరరావు మాదిగ ఖమ్మం జిల్లా ప్రచార కార్యదర్శి కనకపుడి వీరస్వామి మాదిగ టి.ఎం.హెచ్.డి విద్యార్థి విభాగం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొండపల్లి మధు మాదిగ మేళ్లచెరువు మొక్కంటి కొమ్ము శ్రీనివాసు కందుకూరి సాయి బాబా తదితరులు పాల్గొన్నారు.

# ప్రియాంక గాంధీ గెలుపు పట్ల హర్షం

## -ఝూరండ్ లో ఫలించిన భట్టి వ్యూహం
## -జిల్లా కాంగ్రెస్ నాయకుల్లో జోరు
## -జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన సంబురాలు

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

కేరళ లో వయనాడ్ పార్లమెంట్ ఉప్ప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రియాంక గాంధీ ఘనవిజయం సాధించడం పట్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అందులో భాగంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో శనివారం కాంగ్రెస్ నాయకులు సంబురాలు నిర్వహించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు మాజీ శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు లు మాట్లాడుతూ...మొదటి సారి ప్రత్యక్ష రాజకీయాల్లో ఆరెగంట్రం చేసిన ప్రియాంక గాంధీ అత్యధిక మెజరిటీతో విజయం సాధించడం పట్ల అక్కడి ప్రజలు గాంధీ కుటుంబం పట్ల, నెహ్రూ వారసత్వం పట్ల ఎంత విధేయత చూపుతున్నారో మరో మారు నిరూపితం అయిందని ఆశాభావం వ్యక్తం చే శారు. ఝూరండ్ లో డిప్యూటీ ముఖ్య మం త్రి మల్లు భట్టివిక్ర మార్క రాజకీయ వ్యూహ రచన సైతం ఫలించిందని అన్నా రు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి




న్యాయ బద్ధంగా గెలవలేదని ఆరోపించారు. దీనికి నిదర్శనమే ఎంతో విద్యా వంతులైన కేరళ ప్రజలు కాంగ్రెస్ కు అండగా ఉండటంతో తెలుస్తుందని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కు గాంధీ కుటుంబంతోనే సాధ్యం అని కేరళ ప్రజలు విశ్వసిస్తున్నారని తెలిపారు. ప్రియాంకా గాంధీ కి అత్యధిక మెజారిటీ ఇచ్చి గెలిపించిన వయనాడ్ ప్రజలకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు టి.పి.సి.సి సభ్యులు, జిల్లా ఓ.బి.సి సెల్ అధ్యక్షులు,పి. ఏ.సి.ఎస్ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, జిల్లా మహిళా కాంగ్రెస్,సేవాదళ్, కిసాన్,మైనారిటీ అధ్యక్షులు దొబ్బ సౌజన్య,సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,కార్పొరేటర్ మలీదు వేంకటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, వాసిం భాయ్, ధామా స్వరూప, నగర ఓ.బి. సి సెల్, మైనారిటీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ ఖైజర్ అబ్బాస్ భేగ్,సంపటం నరసింహరావు,మహమూద్, కిలారి అనిల్ కుమార్, దొడ్డా ప్రవీణ్,ఏలూరి రవికుమార్,పాషా, శ్రీశైలం, మున్నా,ముజాహిద్దీన్, బెజ్జం గంగాధర్, బడేమియా, జాని ,అభిరామ్,ధనలక్ష్మి, భవాని, నీలవేణి, సమీర, మంగ తదితర నాయకులు పాల్గొన్నారు.

# వేద పాఠశాలలో రుద్రాభిషేకం స్త్రీలకు శ్రీమంతం



వైరాసూర్యమేజర్ న్యూస్::-

వైరాలోని శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రం సమీపంలో ఉన్న శ్రీ సత్యసాయి వేదపాఠశాల నందుభగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి 99 వ జన్మ దినోత్సవ వేడుకలు సందర్భంగా స్వామి శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో మహాన్యాస పూర్వక రుద్ర అభిషేకం, గోసేవ భజన, హారతి, తీర్థ ప్రసాదం ,కేక్ కటింగ్ మరియు 5 గురు గర్భిణీ మహిళలకు శ్రీమంతం కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం ఐదు గురు నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమం లో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు కన్యదారి హనుమాయమ్మ సత్య సాయి సేవ సమితి కన్వీనర్ జిల్లా కార్యవర్గ సభ్యులు, సమితి, భజన మండలి కన్వీనర్లు, కార్యవర్గ సభ్యులు, మహిళా సభ్యులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు జిల్లాలో ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి పర్యటన

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్ :



ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి జిల్లాలో ఆదివారం పర్యటించనున్నారు. తొలుత ఉదయం 10:30 నుంచి 11:30 గంటల వరకు నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. ప్రజలను, కాంగ్రెస్ నాయ కులు, కార్యకర్తలను కలుసుకుంటారు. తర్వాత మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటిగంట వరకు నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో నిర్వహిస్తున్న.. ఆర్యవైశ్య, కుమ్మర, బంజారాల మన సమారాధన వేడుకల్లో పాల్గొంటారు. అనంతరం మధిరలో జరిగే రెడ్డివారి సంఘం వనభోజనాల కార్యక్రమానికి హాజరవుతారు. ఈ మేరకు ఎంపీ క్యాంపు కార్యాలయం నుంచి శనివారం సాయంత్రం ఓ ప్రకటన వెలువడింది.

# ముత్యాలకవచఅలంకారంతో స్వామి వారు అమ్మవార్లు భక్తులకు దర్శనం



ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-

తెలంగాణ తిరుపతిగా పేరుపొందిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి వారు, అమ్మవార్లు శనివారం ముత్యాల కవచ అలంకారంతో భక్తులకు దర్శనం ఇచ్చారు.ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో అర్చకులు తెల్లవారు జామున నుండి సుప్రభాత సేవతో పూజలు ప్రారంభించి పంచామృతా లతో సర్వంగాభిషేకం, సహస్రనామార్చన నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు.కార్తీక మాసం శనివారం కావడంతో వేలాదిగా భక్తులు స్వామి వారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. మహిళా భక్తులుపొంగళ్ళు చేసి స్వామివారికి నివేదన చేసి తమ మొక్కులు చెల్లించుకున్నారు.స్వామివారిని దర్శించుకున్న భక్తులకు ఉచిత అన్న దానం నిర్వహించారు. అలివేలుమంగా,పద్మావతి అమ్మవార్లతో స్వామి వారికి నిత్యకళ్యాణం ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు.మహిళలు శివాలయం ఎదుట కార్తీకదీపంలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్ర మూర్తి,ఈవో కొత్తూరు జగన్మోహనరావు, సోమయ్య,కృష్ణ ప్రసాద్, వేద పండితులు విజయ కృష్ణ,అర్చకులు మురళీ మోహన శర్మ,రాజీవ్ శర్మ,సుదర్శన శాస్త్రి,మార్తి వెంకటరమణ,రఘు రామకృష్ణ శాస్త్రి,చక్రధర్, రామకృష్ణ శాస్త్రి,శ్రీనివాస్, సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

# వికలాంగులకు దుప్పట్లు, సాపలు, పంపిణీ

## - మలైక ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:



స్థానిక సిద్దారం రోడ్ నందు ఉన్న దివ్యాంగుల ఆశ్రమంలో మలైక ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సత్తుపల్లి వాస్తవ్యులు ఎమ్ డి అబుజర్ మూడోవ పుట్టిన రోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు వికలాంగులకు అన్నదానం, దుప్పట్లు, సాపలు, పిల్లోలు పంపిణీ చేయడం జరిగినది. అందరూ ఆడంబరాలకు దూరంగా ఉండి ఇలా వికలాంగులకు దగ్గరగా వేడుకలు చేసుకొని ఒక్క పూట భోజనం అందించినట్లయితే ఎంతో మేలు చేసిన వారు అవుతారని అనాధ వికలాంగులను అందరూ ఆదుకోవాలని ఆశ్రమ నిర్వహకులు రవికుమార్ కోరారు.

# వైకల్యం లక్ష్యసాధనలో అడ్డు కావద్దు... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## -ఏ అంశంలోనూ దివ్యాంగులు నిరుత్సాహ పడవద్దు, -దివ్యాంగుల క్రీడా స్ఫూర్తి అందరికీ ఆదర్శం

## -దివ్యాంగుల జిల్లా స్థాయి ఆటల పోటీలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్








**ఖమ్మం (సూర్య బ్యూరో):**
వైకల్యం లక్ష్యసాధనలో అడ్డుకావద్దని, ఆత్మస్థైర్యం, పట్టుదలతో ముందుకు వెళ్తూవైకల్యం శరీరానికే తప్ప మనస్సుకు, ఆలోచనకు కాదని నిరూపించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. డిసెంబరు 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని శనివారం జిల్లా కలెక్టర్ స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగుల ఆటల పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. క్రీడా పార్టీలలో పాల్గొనేందుకు వచ్చిన ప్రతి ఒక్క దివ్యాంగుడిని పలకరిస్తూ, వారికి కరచలనం చేస్తూ, సెల్ఫీ ఫోటోలు దిగుతూ వారి సంతోషంలో పాలు పంచుకున్నారు. దివ్యాంగులను ఉత్సాహపరిచేందుకు క్యారమ్స్ క్రీడా పోటీల్లో కలెక్టర్ సైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి వ్యక్తి ఏదో ఒక సమయంలో వైకల్యంతో బాధ పడతారని కానీ ఆ వైకల్యం మన లక్ష్య సాధనలో అడ్డు కావద్దని తెలిపారు. దివ్యాంగులు ఇతరులకు ఏ విధంగా కూడా తీసిపోకుండా తమ శక్తి సామర్థ్యాలను ప్రదర్శిస్తున్నారని, వారు క్రీడల్లో చూపిస్తున్న ప్రతిభ, స్ఫూర్తి అందరికీ ఆదర్శమని అన్నారు. క్రీడా పోటీలలో దివ్యాంగులు ట్రై సైకిల్, పరుగు,



చెస్, క్యారమ్స్, షార్ట్ పుట్ ఆటలు ఆడారు. గెలుపొందిన క్రీడాకారులకు క్రీడల్లో పాల్గొన్న వారందరికీ డిసెంబర్ 3న జరిగే అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. అనంతరం దివ్యాంగులకు కలెక్టర్ భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల అధికారి సునీల్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి....

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -రైతులకు ధాన్యం నగదు సకాలంలో అందేలా చర్యలు

## -రానున్న 3 వారాల పాటు అప్రమత్తంగా ఉంటూ పక్కాగా ధాన్యం కొనుగోలు చేయాలి

## -ధాన్యం కొనుగోళ్లపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్




**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్, జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా చేపట్టిన ధాన్యం కొనుగోళ్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు 45 వేల 625 మెట్రిక్ టన్నులు ధాన్యం వస్తే, తేమ శాతం, ఇతర నాణ్యత ప్రమాణాలు వచ్చిన 28 వేల 847 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 18 వేల 542 మెట్రిక్ టన్నుల ధాన్యం వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేశామని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం, ట్యాబ్ ఎంట్రీలో నమోదు చేసిన ధాన్యం వివరాలకు ఉన్న వ్యత్యాసానికి గల కారణాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యత ప్రమాణాలను పరిశీలించి, తేమ శాతం రాగానే కాంటా వేసి కొనుగోలు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు గన్ని బ్యాగుల సరఫరా చేసుకున్నప్పుడు నాణ్యతను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. రానున్న మూడు వారాలలో ధాన్యం ఎక్కువ పరిమాణంలో రానున్నట్లు కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉంటూ ధాన్యం కొనుగోలు సకాలంలో పూర్తి అయ్యే విధంగా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిఆర్డీవో ఎస్. సన్యాసయ్య, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నవంబర్ 25కు వాయిదా.....

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మధిర లో నవంబర్ 24న జరుపతలపెట్టిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్ర మం నవంబర్ 25 (సోమవారం) కు వాయిదా పడినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా నవంబర్ 25న మధిర లో జయ జయహే ప్రజా పాలన కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ సంగీత, నాటక అకాడమీ చైర్ పర్సన్ ప్రొ. ఆలేఖ్య పుంజాలా చే సాంస్కృతిక కార్యక్రమాలు సాయంత్రం 6 గంటల నుండి నిర్వహించనున్నట్లు, ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు హాజరవుతారని, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కొనసాగుతున్న సొసైటీ సభ్యత్వ నమోదు ప్రక్రియ..

## -సొసైటీ డైరెక్టర్ల చేతుల మీదుగా సభ్యత్వాల పంపిణీ..

## -దరఖాస్తుల పరిశీలన, స్క్రూటినీ ప్రక్రియ వేగవంతం..




**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**
స్తంభాద్రి జర్నలిస్ట్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్, ఖమ్మం లో సభ్యత్వ నమోదు ప్రక్రియ కొనసాగుతున్నది. ఇప్పటికే పరిశీ లన పూర్తయిన దరఖాస్తుల స్క్రూటినీ నిర్వహించి అర్హులైన సీనియర్లకు సభ్యత్వాలు పంపిణీ చేయడం జరిగింది. అందుబాటులో ఉన్న డైరెక్టర్ల చేతుల మీదుగా అర్హులైన జర్నలిస్టులు స్తంభాద్రి హౌసింగ్ సొసైటీ సభ్యత్వం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, డైరెక్టర్లు ఏనుగు వెంకటేశ్వరరావు, సాంబశివరావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు. మరి కొంత మంది జర్నలిస్టుల దరఖాస్తుల స్క్రూటీని పూర్తి అయ్యిందని రాబోయే రెండు, మూడు రోజుల్లో మిగిలిన సభ్యత్వాలు కూడా పంపిణీచేస్తామనిసొసైటీఅధ్యక్షులుకార్యవర్గసభ్యులు తెలియపరిచారు..

# కార్తీక మాసంలో వన సమారాధనతో యాదవుల ఐక్యత చాటుదాం..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
మండలం నుండి యాదవ మారాజులు కార్తీక మాసంలో ఖమ్మంలో జరిగే యాదవుల వన సమారాధనతో ఐక్యత చాటుకుందామని కారేపల్లి మండల యాదవ సంఘం నాయకులు పాలిక ముత్తయ్య, మారబోయిన రామచంద్రయ్యలు అన్నారు. శనివారం కారేపల్లిలో అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా 24న ఖమ్మంలో నిర్వహిస్తున్న సమిష్టిగా నిర్వహిస్తున్న వనసమారాధనకు తరలి రావాలన్నారు. అన్ని రంగాలలో యాదవుల వాటా సాధనను ఐక్యతతో సాధించుకుందామన్నారు. ఈకార్యక్రమంలో ఎనికే రవీందర్, ఇదిగాని ఉపేందర్, పాలిక కోటయ్య, తోకల సాయి, జంగ మధ, పాలిక శ్రీనివాస్, ఇదిగాని నగేష్, ఇదిగాని సారయ్య, తోకల సతీష్, జంగ వెంజటేశ్వర్లు, పాల్గొన్నారు.

# ప్రాంగణ నియామకాలలో యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక








**ఖమ్మం (సూర్య బ్యూరో):**
హైదరాబాద్కు చెందిన ప్రముఖ సంస్థ 10,000 కోడర్కు తమ కళాశాల నుండి 16 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ఛైర్మన్ జి. కృష్ణ తెలిపారు. శనివారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ప్లేస్మెంట్స్ కు ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణ, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఉద్యోగం సాధించాలంటే ముందుగా పట్టుదల కలిగి ఉండాలని పట్టుదల లేనిదే గమ్యం చేరలేమని వారు తెలిపారు. సాధించిన ఉద్యోగాన్ని నిలబెట్టుకొనేలా కృషి చేయాలని వారు విద్యార్థులకు సూచించారు .ప్రముఖ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సంస్థ 10,000 కోడర్స్ ఎంపికైన విద్యార్థులకు వారి వారి అర్హతను కమ్యూనికేషన్ స్కిల్స్ను బట్టి సంస్థను ఎంపిక చేస్తారని, 10,000 కోడరు 50 కు పైగా సంస్థలతో అవగాహనా ఒప్పందం కలిగి ఉందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు. ఎంపిక కాబడిన విద్యార్థులకు వారి వారి సంస్థను అనుసరించి 3 నుంచి 5 లక్షల వార్షిక ఆదాయం అందుతుందని వారు తెలిపారు. వీరితో పాటు మరి కొంత మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు, వారికి కొంత కాలం ఉచితంగా శిక్షణను అందించి ఉద్యోగ నియామకాలు చేపడతారని వారు తెలిపారు.కోడింగ్, గ్రూప్ డిస్కషన్ మరియు ఆప్టిట్యూడ్ పరీక్షలు నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేసినట్లు, విద్యార్థులలోని లోటు పాట్లను తెలుపుతూ అసెస్మెంట్ రిపోర్ట్ అందించినట్లు తద్వారా విద్యార్థులు తమ అర్హతలను తెలుసుకోగలరని కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ తెలిపారు. ఎంపిక కాబడిన విద్యార్థులను వారు అభినందించి శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 10,000 కోడర్స్ కోఫౌండర్ రాకేష్, జనరల్ మేనేజర్ బి. సురేష్, హెచ్.ఆర్. అండ్ కమ్యూనికేషన్ ట్రైనర్ సాయి సాహితీ మరియు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, గుండాల ప్రవీణ్ కుమార్, డాఎం జె. రవీంద్రబాబు, డా. యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్న మంత్రి పొంగులేటి







**భద్రాచలం,సూర్య (మేజర్న్యూస్)-**
భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారిని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఆలయంలోకి ఆహ్వానించి మంత్రికి వరిపట్టం పెట్టి స్వామి వారి క్షేత్ర విశిష్టతను మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.రామాలయంలో ఉన్నటువంటి శ్రీ లక్ష్మీ తాయారు అమ్మ వారి కోవెలలో మంత్రి పొంగులేటికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు ఇచ్చి ఆశీర్వదించారు. అనంతరం మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ భద్రాచలం రామాలయ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని దీనిలో భాగంగా ఇప్పటికే రూ 70 కోట్లను రామాలయం మాడవీదుల అభివృద్ధి కొరకు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. మాడవీధుల అభివృద్ధికి సుమారు రెండు ఎకరాలకు పైగా భూమి కావాలని ఇప్పటికే అధికారులు దానికి సంబంధించినటువంటి



ల్యాండ్ కూడా ప్రజల వద్ద నుండి ప్రజలకు వ్యాల్యూ చేసి భూమిని గుర్తించడం జరిగిందని త్వరలోనే రామాలయం అభివృద్ధి జరగడం ఖాయమని ఆయన అన్నారు.

అనంతరం ఆలయ అధికారులతో కలిసి రామాలయ మాడవీధుల అభివృద్ధి పనుల వివరాలు గురించి అడిగి తెలుసుకున్నారు.అంతేకాకుండా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులం ఉన్నామని ముగ్గురం కలిసి భద్రాచలం రామాలయం అభివృద్ధిలో ముందుంటామని ఆయన అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రి తుమ్మల కూడా రామాల యం అభివృద్ధికి వెనకడుగు వేయరని పేర్కొ న్నారు. భద్రాచలం రామాలయం మీద ప్రేమ ఉంది కనుక భద్రాచలంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించడం జరిగిందని మరొ కసారి ఆయన గుర్తు చేశారు. ఈ కార్య క్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ , ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు , అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొన్నారు.

# ప్రియాంక గాంధీ గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేసిన

## వైరా మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి

**వైరాసూర్యమేజర్ న్యూస్ః-** కేరళ లో వయనాడ్ పార్లమెంట్ ఉపఎని న్నకల్లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రియాంక గాంధీ ఘనవిజయం సాధించడం పట్ల వైరా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది.అదేవిధంగా వైరా మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి మాట్లాడుతూ మొదటి సారి ప్రత్యక్ష రాజకీయాల్లో ఆరెగంట్రం చేసిన ప్రియాంక గాంధీ గారు అత్యధిక మెజరిటీతో విజయం



సాధించడం పట్ల అక్కడి ప్రజలు గాంధీ కుటుంబం పట్ల, నెహ్రూ వారసత్వం పట్ల ఎంత విధేయత చూపుతున్నారో మరో మారు నిరూపితం అయిందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి న్యాయ బద్ధంగా గెలవలేదని ఆరోపించారు. దీనికి నిదర్శనమే ఎంతో విద్యా వంతులైన కేరళ ప్రజలు కాంగ్రెస్ కు అండగా ఉండటంతో తెలుస్తుందని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కు గాంధీ కుటుంబంతోనే సాధ్యం అని కేరళ ప్రజలు విశ్వసిస్తున్నారని తెలిపారు. ప్రియాంకా గాంధీ కి అత్యధిక మెజారిటీ ఇచ్చి గెలిపించిన వయనాడ్ ప్రజలకు వైరా మండల కాంగ్రెస్ పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# స్మార్ట్ కార్డు ద్వారానే ప్రభుత్వ పథకాలకు అర్హుల ఎంపిక

- ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో గ్రామ కమిటీ నిర్ణయమే ఫైనల్
- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- ఖమ్మం రూరల్ మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
అన్ని ప్రభుత్వ పథకాలకు అర్హులను ఇక నుంచి స్మార్ట్ కార్డు ద్వారా ఎంపిక చేస్తామని, అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తా మని, ఇండ్ల ఎంపికలో గ్రామ కమిటీల నిర్ణయమే ఫైనల్ అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలంలో శనివారం మంత్రి పర్యటించారు. ఎం.జి.ఎన్ .ఆర్.ఈ.జి.ఎస్. నిధులతో చేపట్టిన పలు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తెల్దారుపల్లి గ్రామంలో 30 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్లు, మద్దులపల్లి గ్రామంలో 45 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్లు, స్మశాన వాటిక పనులకు, గుర్రాల పాడు గ్రామంలో 70 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ.... గత సంవత్సరం ఇదే సమయంలో ఎన్నికల ప్రచారంలో ఉన్నామని, మనం చూస్తుండగానే ఒక సంవత్సరం గడిచిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో మంచి స్థాయిలో తను ఉండటానికి కారణం ఈ ప్రాంత ప్రజలు అని అన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో కొన్ని అమలు చేశామని, చేయాల్సినవి ఇంకొన్ని ఉన్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు కోసం తానే మంత్రిగా ఉన్నానన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం ఇందిరమ్మ కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, డిసెంబర్ మొదటి వారంలో గ్రామ సభలు నిర్వహించి దళారుల ప్రోద్బలం లేకుండా, ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేకుండా అర్హులకు పారదర్శకంగా ఇండ్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు. ప్రతి కుటుంబానికి స్మార్ట్ కార్డు అందిస్తామని, దీని ద్వారానే పేదలకు రేషన్, అర్హులకు వృద్ధాప్య పెన్షన్, ఆరోగ్యశ్రీ, గృహ జ్యోతి , 500 రూపాయల గ్యాస్ సిలిండర్, మొదలగు పథకాలు అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇ ఆర్ అండ్ బి హేమలత, ఖమ్మం ఆర్డీవో నర్సిం హారావు, వ్యవసాయ శాఖ ఏడి సరిత, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రియాంక గాంధీ విజయం పట్ల మంత్రి తుమ్మల హర్షం



**సూర్య ప్రతినిధి ఖమ్మం**
కేరళలోని వయనాడ్ లోక్ సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీ ఘనవిజయం సాధించడం పట్ల రాష్ట్ర వ్యవసా య శాఖ మంత్రి తుమ్మల నాగే శ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. వయనాడ్ ప్రజల తీర్పు అమోఘం అన్నారు. మొదటి సారి ప్రత్యక్ష రాజకీయాల్లో ఆరెగంట్రం చేసిన ప్రియాంక గాంధీ అత్యధిక మెజరిటీతో ఘన విజయం సాధించడం పట్ల అక్కడి ప్రజలు గాంధీ కుటుంబం పట్ల, నెహ్రూ వారసత్వం పట్ల ఎంత విధేయత చూపుతున్నారో మరో మారు నిరూపితం అయిందన్నారు. వయనాడ్లో రాహుల్ గాంధీ రికార్డును ప్రియాంక గాంధీ బ్రేక్ చేసి ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు. విద్యా వంతులైన కేరళ ప్రజలు కాంగ్రెస్ కు అండగా ఉండటం వారిపట్ల గౌరవాన్ని, నమ్మకాన్ని సూచిస్తుందన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కు గాంధీ కుటుంబంతోనే సాధ్యం అని కేరళ ప్రజలు విశ్వసిస్తున్నారని తెలిపారు. ప్రియాంకా గాంధీ కి అత్యధిక మెజారిటీ ఇచ్చి గెలిపించిన వయనాడ్ ప్రజలకు తెలంగాణ ప్రజల తరఫున మంత్రి తుమ్మల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# ప్రశాంతంగా ముగిసిన ఇల్లందు మోడ్రన్ మార్కెట్ వ్యాపారుల, అధికారుల పాలకవర్గ సభ్యుల సమావేశం







**నూతన మార్కెట్ గదుల్లోకి వెళ్లడానికి సుముఖత వ్యక్తం చేసిన వ్యాపారులు**

**గదుల అద్దె, అడ్వాన్స్ తగ్గించి తీసుకోవాలి**

**50 ఏళ్లుగా వ్యాపారం చేసుకుంటున్న వారికి కిందనే గదులు కేటాయించాలన్న వ్యాపారులు**

**అద్దె, అడ్వాన్స్ ల విషయంలో చిరు వ్యాపారస్తులను బాధపెట్టం..**

**గతల కేటాయింపు పారదర్శకంగా ఉంటుంది**

**చైర్మన్ దమ్మాలపాటి, కమిషనర్ శ్రీకాంత్**

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూ. పది కోట్ల వ్యయంతో నిర్మించిన ఇల్లందు మోడ్రన్ మార్కెట్ పనులు ఎట్టకేలకు పూర్తయ్యాయి. అయితే గదులకేటాంపు విషయంలో చిరు వ్యాపారస్తులతో కూడిన సమావేశం పురపాలక సంఘం చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో శనివారం నాడు స్థానిక ఐతా ఫంక్షన్ హాల్ లో జరిగింది. సమావేశంలో చిరు వ్యాపారస్తులు తమకున్న ఇబ్బందులను సభాముఖంగా అధికారులకు, పాలకవర్గానికి తెలియజేశారు. 50 ఏళ్లుగా పాత మార్కెట్ గదుల్లో తాము చిరు వ్యాపారాలను చేసుకుంటున్నామని, కాబట్టి తమకు గదులను కిందనే కేటాయించాలని కోరారు. మరికొందరు వ్యాపారులు మాట్లాడుతూ నూతన మార్కెట్ సముదాయంలోనికి వెళ్లడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, ప్రతి నెల అద్దె వెయ్యి నుండి రూ 1500 ల వరకు చెల్లించగలమని, అడ్వాన్స్ విషయంలో కూడా అధికారులు, పాలకవర్గం ఆలోచించి నిర్ణయించాలని వారు కోరారు. చికెన్ వ్యాపారస్తులు మాట్లాడుతూ డ్రెస్సింగ్ విషయంలో తమకు నీటితోపాటు అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. అంతేకాకుండా కూరగాయలు, చికెన్, మటన్ పట్టణంలో ఇతర చోట్ల ఎక్కడ కూడా అమ్మకుండా మున్సిపల్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నూతన మోడరన్ మార్కెట్ గదులను నాలుగు బ్లాగులుగా విభజించారు కాబట్టి ఒక బ్లాకులో చికెన్ మటన్, మరొక బ్లాక్లో కూరగాయలు, ఇంకొక బ్లాకులో చేపలు, మిగిలిన బ్లాకులో కిరాణా, కంగన్ హాల్స్ తదితర వ్యాపారాలకు కేటాయించాలని కోరారు. అయితే గత వంద సంవత్సరాల క్రితం బ్రిటీష్ కాలంలో కట్టిన మార్కెట్ గదులను కూల్చివేసి టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో నాలుగు బ్లాకులను నిర్మించారు. గత పాలకవర్గం హయాం లో మంజూరైన నిధులతో నిర్మాణాలను ప్రారంభించగా కోవిడ్ రావడం, కొంతమేరకు కాంట్రాక్టర్ ఆలస్యం చేయడం తో రెండు సంవత్సరాలు నిర్మాణ పనులు నిలిచిపోయాయి. అనంతరం నూతనంగా ఏర్పడ్డ పాలకవర్గం పట్టుబట్టి కాంట్రాక్టర్ తో పనులను అంచలంచెలుగా పూర్తి చేయించారు. అయితే ఈ మోడ్రన్ మార్కెట్ రెండు అంతస్తులతో నిర్మాణం కాగా మొత్తం 192 గదులను నిర్మించారు. మాంసం, చేపలు, కూరగాయల వ్యాపారస్తులు తమకు కింద గదులనే కేటాయించాలని కోరారు.

**గదుల కేటాయింపు పారదర్శకంగా ఉంటుంది**

నూతనంగా నిర్మించిన మోడరన్ మార్కెట్లో గదుల కేటాయింపు పూర్తి పారదర్శకంగా ఉంటుందని, ఎవరెన్ని అసత్య ప్రచారాలు చేసిన కూడా వ్యాపారస్తులు నమ్మవొద్దని విజ్ఞప్తి చేశారు. ఈ పది రోజుల్లో కేటాయింపు కార్యక్రమాన్ని అందరికీ ఆమోదయోగ్యంగానే పూర్తి చేస్తామని అన్నారు. అద్దె అడ్వాన్స్ విషయంలో కొందరు దళారులు చేస్తున్న ప్రచారాన్ని నమ్మవద్దని అన్నారు. చిరు వ్యాపారుల మనసులో ఉన్న విధంగానే అద్దె నిర్ణయం జరుగుతుందని, చక్కగా వ్యాపారాలు జరుపుకుంటే మొదట సంతోషించేది పాలకవర్గ సభ్యులేనని అన్నారు. కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ అద్దె ,అడ్వాన్స్ నిర్ణయిస్తామని, చిరు వ్యాపారులకు సహాయం చేయాలని మాకు మనసులో ఉన్నప్పటికీ, ప్రభుత్వ నిబంధనలను పాటించాల్సి వస్తుందని పేర్కొన్నారు. అయినా కూడా మరోసారి మాంసం, చికెన్, చాపలు, కూరగాయల వ్యాపారస్తుల ప్రతినిధులతో మాట్లాడి తుది నిర్ణయం తీసుకుంటామని కమిషనర్ చెప్పారు. వ్యాపారస్తులకు డిసెంబర్లో కేటాయింపులను పూర్తి చేయాలని, ఎందుకంటే జనవరి నెలలో ఈ పాలకవర్గం కాల పరిమితి ముగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంకుష్ షావలి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, కౌన్సిలర్లు వార రవి, కటకం పద్మావతి, తార, సుజాత, ఎండి ఆజామ్, అంకపాటి నవీన్, కుమ్మరి రవీందర్, కో ఆప్షన్ సభ్యురాలు మని తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 26న చలో కలెక్టరేట్ జయప్రదం చేయండి

**కార్మిక కర్షక సంఘాల ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ**

**కార్మిక రైతు సంఘాల నాయకులు**





**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్న్యూస్) –** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు కార్మిక రైతాంగానికి వ్యతిరేకంగా ఉన్నాయని ఆ విధానాలు ఉపసంహరించు కోవాలని కోరుతూ ఈనెల 26 న చలో కలెక్టర్ కార్యాలయం ను జయప్రదం చేయాలని కార్మిక రైతు సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలో విద్యానగర్ బైపాస్ రోడ్డు నుండి పాత డిపో వరకు రైతు సంఘాలు కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ మోటార్ సైకిల్ ర్యాలీ ముగింపు సందర్భంగా రైతు సంఘం నాయకులు గుమ్మడి నరసయ్య, అన్నవరపు సత్యనారాయణ, చంద్రగిరి శ్రీనివాస్, తుపాకుల నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టాన్ని పార్లమెంట్లో తేవాలని విద్యుత్ సవర్ణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా విభజించిన దాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని రైతు రుణమాఫీ పూర్తిగా అమలు చేయాలని రైతు భరోసా వెంటనే ఇవ్వాలన్నారు. రైతుబీమా చట్టాన్ని సవరించి అందరికీ వర్తింపజేయాలని, వ్యవసాయ కార్మికులకు 200 పని దినాలు కల్పించి రోజుకి 600 కూలీ కట్టించాలని, పోడు రైతులందరికీ పట్టాలు ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధన కోసం సంయుక్త కిసాన్ మోర్చా సెంట్రల్ ట్రేడ్ యూనియన్ ప్లాట్ ఫామ్గా ఏర్పడి నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ నెల 26 చలో కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం కోసమే మోటార్ సైకిల్ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే మరో రైతు పోరాటాలని కేంద్ర ప్రభుత్వం సవి చూడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు జి.పద్మ, జమలయ్య, కనుకుంట్ల శ్రీనివాస్, డి.వీరన్న, సారంగపాణి, యాకూబ్ షావలి, బుక్యా రమేష్, వాసిరెడ్డి మురళి, మూడు సంపత్, కృష్ణ, రాములు, బాలరాజు, హరికృష్ణ, వీరభద్రం, కొండబోయిన వెంకటేశ్వర్లు, కొబల్ నాగేశ్వరరావు, సుధీర్, రామ్చరణ్, నాగకృష్ణ, లక్ష్మి, ధర్మ కిషోర్, గోపాల్ రావు, ఉమర్, కృష్ణ, నరసింహారావు, గౌరీ, నాగేశ్వరరావు, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ కార్మికులకు రూ.18.27 కోట్ల దీపావళి బోనస్

**ఈ నెల 27న కార్మికుల ఖాతాల్లో జమ కానున్న బోనస్**

**సీఎండీ ఎన్.బలరామ్ వెల్లడి**



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్న్యూస్) –** సింగరేణి సంస్థలో 2023- 24 ఆర్థిక సంవత్సరంలో పనిచేసి రిటైర్ అయిన కార్మికులకు పర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డు స్కీమ్ (దీపావళి బోనస్) సొమ్మును విడుదల చేస్తున్నామని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏప్రిల్ 1, 2024 నుంచి అక్టోబరు 24, 2024 మధ్యలో పనిచేసి రిటైర్ అయిన 2,754 మంది కార్మికులకు దీపావళి బోనస్ కింద ఒక్కొక్కరికి గరిష్టంగా రూ.93,750 ల చొప్పున మొత్తం రూ.18.27 కోట్లను విడుదల చేసినట్లు తెలిపారు. ఈ నెల 27న రిటైర్డు కార్మికుల ఖాతాల్లో జమ చేయడానికి తగు ఏర్పాట్లు చేయాలని ఆయన ఆర్థిక, సిబ్బంది వ్యవహారాల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు.

# ప్రాణం కాపాడిన భద్రాచలం మహిశ్రీ అంబులెన్స్ డ్రైవర్ కట్టప్పా

**కట్టప్పా దంపతులను సన్మానించిన మామిడిరాజు**



**భద్రాచలం, సూర్య (మేజర్న్యూస్) –** ఈ నెల 11 అల్లూరి సీతారామరాజు జిల్లా వి.ఆర్.పురం మండలం రేఖపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు మామిడి రాజు కారులో ప్రయాణిస్తున్న సమయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి చేరుకోగానే స్పృహ కోల్పోయి అపస్మారక స్థితిలోకి వెళ్ళిపోయారు. కొత్తగూడెం వికేర్ ఆస్పత్రిలో వెంటిలేటర్ సహాయంతో చికిత్స అందించినప్పటికి పరిస్థితి విషమించడంతో భద్రాచలంలోని వెంటిలేటర్ సదుపాయం కలిగిన మహిశ్రీ అంబులెన్స్లో ఖమ్మంలోని ఆరోగ్య హాస్పిటల్కి తీసుకువెళ్లగా అక్కడ నైట్ డ్యూటీలో వున్న మహిళా డాక్టర్ పరీక్షించి మరణించినట్లుగా ధ్రువీకరించి వెళ్ళిపొమ్మని తెలిపారు. అనంతరం డిక్లరేషన్ ధ్రువపత్రం కొరకు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళే సమయంలో అంబులెన్స్ డ్రైవర్ సిపిఆర్ చేయగా ప్రభుత్వ ఆసుపత్రి నైట్ డ్యూటీ డాక్టర్ ప్రాణం వున్నట్లు నిర్ధారించారు. అక్కడ వెంటిలేటర్స్ ఖాళీ లేనందువల్ల దగ్గరలోని స్తంభాద్రి హాస్పిటల్కి వెళ్ళగా కార్డియాలజిస్టు డాక్టర్ హర్ష అత్యవసర చికిత్స అందించి 24 గంటల్లో స్పృహలోకి వచ్చేలా చేశారు. ఈ మేరకు శనివారం మామిడి రాజు ప్రాణం కాపాడిన అంబులెన్స్ డ్రైవర్ కట్టప్ప స్వామిని వారి సతీమణి నర్సింగ్ టెక్నీషియన్ నవ్యశ్రీని మామిడి రాజు కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించి నగదు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రాజు కుటుంబసభ్యులు, బంధువులు, అభిమానులు పాల్గొని కట్టప్పా దంపతులను అభినందించారు.

# ఈ నెల 24 నుండి యూజీ తరగతులు

### శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనిజ

**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)** – ఈ నెల 24 నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ యూజీ తరగతులు జరుగుతాయని శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వనిజ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని మొదటి సెమిస్టర్, మూడో సెమిస్టర్, ఐదో సెమిస్టర్ విద్యార్థులు తరగతులకు హాజరుకావాలని యూజీ అధ్యయన కేంద్రం 56 కోఆర్డినేటర్ వెంకట్ తెలియజేశారు.

# నేడు ఖమ్మంలో ఎస్ఎఫ్ఐ పూర్వ నాయకుల మహా సమ్మేళనం

### మాజీ నాయకులు సిద్దెల రవి పిలుపు



**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్)** – ఈ నెల 24న ఖమ్మం నగరం ఎస్ ఆర్ గార్డెన్‌లో జరిగే భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆవిర్భావం నుంచి నేటి వరకు నాయకులుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పనిచేసిన ఆ సంఘం మాజీ నాయకులు "మహా ఆత్మీయ సమ్మేళన" కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రముఖ సాహితీవేత్త, కవి గాయకులు, అంబేద్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డు గ్రహీత సిద్దెల రవి పిలుపునిచ్చారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి ముఖ్య వక్తలు ఆ సంఘంలో గతంలో పని చేసిన ప్రొఫెసర్ కె.నాగేశ్వర్, జెవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ) విద్యార్థి సంఘం మాజీ అధ్యక్షురాలు అయిషాఘోష్, డైరెక్టర్ కృష్ణయ్యలతో పాటు అనేక మంది ప్రముఖులు పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఉదయం 9 గంటల నుంచి జరుగుతుందని సంఘంలో సేవలు అందించిన మాజీ నాయకులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# తాటి చెట్టుపై నుండి కిందపడి ఒకరికి తీవ్ర గాయాలు



**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)** – తాటి చెట్టుపై నుండి ప్రమాదవశాత్తు కిందపడి ఒకరికి తీవ్ర గాయాలు అయిన ఘటన శనివారం మండల పరిధిలోని మర్కోడు పంచాయతీ కర్నే గూడెం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం మర్కోడు గ్రామానికి చెందిన కొమరం శాంతారావు ఇప్పటిలాగే కల్లు తీసేందుకై కర్నె గూడెం సమీపంలో ఉన్న తాటి చెట్టు ఎక్కాడు ప్రమాదవశాత్తు జారి కింద పడటంతో ఎడమ కాలుకు తలకు తీవ్రగాయాలు కాగా అక్కడే ఉన్నవారు గమనించి 108 సమాచారం అందించారు. హుటాహుటిన మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాలకు తరలించగా క్షతగాత్రుడు కొమరం శాంతారావును వైద్యులు డాక్టర్ సంఘమిత్ర ప్రధమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి 108 ద్వారా తరలించారు.

# రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌కు ఎంపికైన గిరిజన పాఠశాల విద్యార్థులు

### అభినందించిన పాఠశాల హెచ్‌ఎం సునీత



**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్)** – మండల కేంద్రంలోని శ్రీనివాస్‌కాలనీలో శనివారం జరిగిన సబ్ –జూనియర్ అథ్లెటిక్స్ జిల్లాస్థాయి టోర్నమెంట్‌లో దమ్మపేట మండలంలోని చీపురు గూడెం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్దులు పాల్గొన్నారు. వీరిలో ముగ్గురు వచ్చే నెలలో మిర్యాలగూడలో జరిగే రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌కు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో హెచ్‌ఎం సునీత, పిడి, స్పోర్ట్స్ ఆఫీసర్ బి.గోపాల్, పిఈటి వీరభద్రం, ఉపాధ్యాయులు, సిబ్బంది క్రీడాకారులను అభినందించారు.

# ప్రస్తుత ద్వి భాషా పాఠ్య పుస్తకాలపై విద్యాశాఖ సర్వే



**చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)** – ప్రస్తుత ద్వి భాషా పాఠ్య పుస్తకాలపై విద్యాశాఖ సర్వే చుంచుపల్లి మండలములోని బాబుక్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించారు. ద్వి భాషా పాఠ్య పుస్తకాలు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఎంత వరకు ఉపయోగ పడుతున్నాయి, వారికీ వున్న ఇబ్బందులను వారిని అడిగి అభిప్రాయ సేకరణను నిర్ధిష్ట ప్రోఫైర్మాలు యిచ్చి రాతపూర్వకంగా సేకరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ప్రస్తుతము ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో అనుసరిస్తున్న ద్విభాష పాఠ్యపుస్తకాలు (బైలింగ్వల్ టెక్స్ట్ బుక్స్) కొనసాగింపు, వాటి యొక్క మెరుగుదల సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వే కార్యక్రమం సంబంధించి, ప్రభుత్వ విద్యా శిక్షణ సంస్థ, ఖమ్మం నుండి ప్రిన్సిపాల్ సామినేని సత్యనారాయణ, అధ్యాపకులు కె.ఎస్.ఎన్.రాజు, వెంకటముత్తయ్య, కే.బాలమురళిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 7 ఉన్నత, 2 ప్రాథమిక పాఠశాలలు సందర్శించడం జరిగింది. ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రశ్నావళి ద్వారా వారి యొక్క అభిప్రాయాలను సేకరించారు. ఈ సర్వే ఉమ్మడి ఖమ్మం జిల్లాలలో 14 ఉన్నత పాఠశాలలు, 6 ప్రాథమిక పాఠశాలలో నిర్వహించబడుచున్నదన్నారు. ఈ అభిప్రాయ సేకరణ అనంతరం ఈ విషయాలను క్రోడీకరించి మొత్తం జిల్లాకు సంబంధించినటువంటి రిపోర్టుని రాష్ట్ర విద్యా శిక్షణ సంస్థ (ఎస్‌సిఈఆర్‌టి) హైదరాబాద్‌కి పంపించడం ద్వారా వివిధ జిల్లాలలోని అభిప్రాయాలను అనుసరించి ప్రభుత్వ పాఠశాలలో ద్వి భాష పాఠ్యపుస్తకాలు కొనసాగింపు లేదా ఏక భాష పాఠ్యపుస్తకాలుగా మార్పు చేయటము తదితర చర్యలు గైకొన పడతాయని డైట్ కళాశాల అధ్యాపకులు కె.బాలమురళి అన్నారు. సర్వే నిర్వహకులు డైట్ కళాశాల లెక్చరర్ బాలమురళీ ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడారు. ప్రధానోపాధ్యాయురాలు బి.నీరజ, ఉపాధ్యాయులు షేక్ దస్తగిరి, చందర్‌రావు, భీమా, సునందీని, రమాదేవి, సరోజినీ, సౌందర్య, ఉషారాణి, పుష్పారాణి, రాజేశ్వరి, వెంకటలక్ష్మీ, తిరుపతి, సాలుకు, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన జిల్లాస్థాయి సబ్ జూనియర్ల ఛాంపియన్ పోటీలు



**పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్)** – పట్టణ పరిధిలోని శ్రీనివాస్ కాలనీలో గల మినీ స్టేడియంలో అథ్లెటిక్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శనివారం పోటీలు నిర్వహించారు. ఈ మేరకు అండర్ 8 బాల, బాలికలకు విభాగంలో 50 మీటర్లు, 100 మీటర్ల పరుగు పందెంలు, స్టాండింగ్ బోర్డు జంప్‌తో పాటుగా, అండర్ 10 బాల, బాలికల విభాగంలో 100 మీటర్లు, 300 మీటర్ల పరుగు పందెంలు, లాంగ్ జంప్ పోటీలు, అండర్ 12 బాల, బాలికల విభాగంలో 100 మీటర్లు, 400 మీటర్లు, 600 మీటర్లు పరుగు పందేలతో పాటుగా లాంగ్ జంప్, షాట్ పుట్ క్రీడలను నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మార్క్ ఫెడ్ డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి క్రీడల్లో నైపుణ్యత చూపించాలని క్రీడల పట్ల ఆసక్తి ఉంటే ఆ విద్యార్థులకు మానసిక ఉల్లాసం ఉత్సాహం ఎంతో మెనూగా ఉంటుందని మన ప్రాంతంలో ఇంత మంచి క్రీడా ప్రాంగణం ఉండడం కూడా ఎంతో సంతోషకరమని తెలిపారు. అనంతరం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షులు నియమితులైన డాక్టర్ గంగిరెడ్డి యుగంధర్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. జిల్లా అథ్లెటిక్స్ సెక్రటరి కె.మహిధర్ మాట్లడుతూ ఈ పోటీల నుంచే 25 మంది అథ్లెట్‌లను ఎంపికచేసి డిసెంబరు 1 న మంచిర్యాలలో జరగబోవు రాష్ట్ర సబ్ జూనియర్ చంపియన్షిప్‌కు పంపుతామని తెలిపారు. అండర్ 8, 10, 12 విభాగాల, పోటీ విజేతలకు కొత్వాల శ్రీనివాసరావు, డివై అండ్ ఎస్ఓ పరంధామరెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సుజాతలు బహుమతులు అందచేశారు.. ఈ కార్యక్రమంలో భాగంగా ఒలంపిక్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వై.వెంకటేశ్వర్లు, సెక్రెటరీ ఆర్.రాంప్రసాద్, చైర్మన్ కే.మహేందర్, పాల్వంచ బ్రాండ్ అంబాసిడర్ సింధు తపస్వి, నాగేంద్ర, గిరి, కృష్ణ, కాంగ్రెస్ నాయకులు ఎర్రంశెట్టి ముత్తయ్య, పులి సత్యనారాయణ, కందుల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### ఖమ్మం ఎస్ఆర్ గార్డెన్ లో సభ నిర్వహణ

**జూలురుపాడు, సూర్య (మేజర్ న్యూస్) :** సిపిఎం పార్టీ అనుబంధ ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థి సంఘ నాయకులు కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం ఖమ్మం ఎస్ఆర్ గార్డెన్ లో ఆదివారం నిర్వహించనున్నారు. మండల సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎస్ఎఫ్ఐ పూర్వ నాయకులు మోదుగు ఆదాం మాట్లాడుతూ చదువుతూ పోరాడు, చదువుకై పోరాడు అనే నినాదంతో స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం సిద్ధాంతాలతో అవిశ్రాంతంగా పోరాడిన చారిత్రాత్మక విద్యార్థి సంఘం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్.ఎఫ్.ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 వరకు జరుగుతుందని తెలిపారు. 1970 నుంచి విద్యార్థి ఉద్యమంలో పని చేసిన కార్యకర్తలు, నాయకులు అందరు పాల్గొని జయప్రదం చేయాలని పూర్వ ఎస్ఎఫ్ఐ నాయకులు ఆదాం పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమ కారులు, యస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థి వేల్పుల నరసింహరావు మాట్లాడుతూ యస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమం స్ఫూర్తి మహత్తరమైనదని, చైతన్యాన్ని నింపిందని,ప్రశ్నించే తత్వాన్ని,విద్యార్థి హక్కుల కొరకు పోరాడె గుణాన్ని నేర్పిందన్నారు.




నాటి విద్యార్థి ఉద్యమ ప్రభావంతో మండలంలో అనేక మంది ప్రజా నాయకులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని తెలిపారు.నాటి నాయకులను ఖమ్మం లో జరిగే విద్యార్థి సమ్మేళనంలో కలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఎస్ఎఫ్ఐ ఆత్మీయ సమ్మేళనాన్ని జయ ప్రదం చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థులు కృష్ణప్రసాద్ (కేపి) దేవరకొండ కిరణ్, వల్లమల్ల చందర్‌రావు, గార్లపాటి పవన్, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో పర్యటించిన రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి భద్రాచలంలో పర్యటించారు.. శనివారం భద్రాచలం పర్యటనకు విచ్చేసిన మంత్రి ముందుగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు.ఆలయ అధికారులు ఆలయం మర్యాదలతో గణం గా స్వాగతం పలికారులు.తొలుత ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఆలయంలోకి ఆహ్వానించి మంత్రికి వరిపట్టం పెట్టి స్వామి వారి క్షేత్ర విశిష్టతను మంత్రికి వివరించారు.అనంతరం మంత్రి పొంగులేటి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ క్రమంలో గర్భగుడిలో మంత్రి పొంగులేటికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామాలయంలో ఉన్నటువంటి శ్రీ లక్ష్మీ తాయారు అమ్మ వారి కోవెలలో మంత్రి పొంగులేటికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు ఇచ్చి స్వామివారి ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.అనంతరం ,మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాతో మాట్లాడారు. భద్రాచలం రామాలయ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని దీనిలో భాగంగా ఇప్పటికే రూ 70 కోట్లతో రామాలయం మాడవీదుల అభివృద్ధి కొరకు విడుదల చేయడం జరిగిందని, మాడవీధుల అభివృద్ధికి సుమారు రెండు ఎకరాలకు పైగా భూమి కావాలని ఇప్పటికే అధికారులు దానికి సంబంధించిన ల్యాండ్ కూడ ప్రజలతో మాట్లాడి వారికి సంబంధించిన భూమిని సేకరించామని అట్టి భూమికి నష్టపరిహారం ప్రభుత్వం చెల్లిస్తుందని మంత్రి తెలిపారు. అతిత్వరలోనే రామాలయం అభివృద్ధి జరగడం ఖాయమని ఆయన అన్నారు. రామాలయ మాడవీధుల అభివృద్ధి పనుల ఆలయ అధికారులను పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారని కలిసి భద్రాచలం రామాలయం అభివృద్ధిలో ముందుంటామని ఆయన పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రి తుమ్మల కూడా రామాలయం అభివృద్ధి చేయడమే ధ్యాయంగా ఉన్నారని భద్రాచలం అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని తమ ప్రభుత్వము చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా ప్రజల కష్టాల్లో తోడుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని తమ ప్రభుత్వానికి కళ్ళు చెవులు లాంటివారు ప్రజలే అని ఆయన పేర్కొన్నారు.

## అర్హులైన గిరిజన కుటుంబాలకే డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రతి పేదవాడి సొంత ఇంటి కల నేర్చుకోడానికి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు .. అర్హులైన గిరిజన లబ్ధిదారులకు కుటుంబాలకి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలని లబ్ధిదారుల ఎంపికలో అధికారులు పారదర్శకంగా ఉండాలని అధికారులకు ఆదేశించారు.పట్టణపరిధిలోని ఏఎంసి కాలనీలో నిర్మాణం పూర్తి అయి లబ్ధిదారులకు పంపిణీ చేయకుండ ఖాళీగా ఉన్న ఇందిరమ్మ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆయన స్వయానా పరిశీలించారు.250 ఇండ్లు పూర్తయిన, చిన్న చిన్న మరమ్మత్తులు కారణంగా పంపిణీ చేయకుండా ఖాళీగా ఉంచడంతో అవి పాడై పోవడానికి ఆస్కారం ఉంటుందని రూ 12 కోట్ల 62 లక్షలతో నిర్మాణం చేపట్టిన ఇండ్లను నిరుపేదలైన గిరిజన లబ్ధిదారు లైన కుటుంబాలను గుర్తించి అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏజెన్సీ ఏరియా పరిధిలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల టెండర్స్ పూర్తికాగా నిర్మాణం చేపట్టి మిగిలిపోయినవి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉంటే జిల్లా కలెక్టర్ ,పిఓ ద్వారా అనుమతులు పొందాలని కరెంటు సమస్యలు గానీ మైన రిపేర్లు ఏమన్నా ఉంటే పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయిన వెంటనే కాంట్రాక్టు లకు గతంలో చూపిన రేట్ల ప్రకారమే బిల్లు చెల్లింపులు జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత ఈ ,ఈ లు నిర్మాణం పూర్తి చేసి డిసెంబర్ వరకు లబ్ధిదారులకి అందజేయాలని మంత్రి పొంగులేటి సూచించారు. ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వంమని, రాష్ట్ర ప్రజలు, సుభిక్షంగా ఉండాలని ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రభుత్వము ఎంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో అధికారులు కృషి చేయాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన అధికారులపై వేటు తప్పదని మంత్రి అన్నారు. సామాన్య ప్రజలు అన్ని విధాల లబ్ధి పొందే విధముగా ప్రజల్లోకి ప్రభుత్వ సంక్షేమ పథకాలు తీసుకు వెళ్లి సంబంధిత అధికారులు కృషి చేయాలని సూచించారు. భద్రాచలం రోడ్ లో ఉన్న కేకే ఫంక్షన్ హాల్ యందు ఏర్పాటుచేసిన భద్రాచలం నియోజవర్గ స్థాయి అధికారుల సమీక్ష సమావేశంలో మంత్రి పాల్గొని అన్ని శాఖల అధికారులతో ఏజెన్సీ మండలాల్లో ఉన్న పలు సమస్యల గురించి మంత్రి పొంగులేటి సమీక్షించారు.అధికారులు ప్రభుత్వ ఆలోచనలు ఆచరణలో పెట్టి గిరిజన కుటుంబాలకు గిరిజన రైతులకు గిరిజన గ్రామాలలోని మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని పేదపద్యానికానికి చెందవలసిన అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద గిరిజనులకు వద్దకు చేరాలని ఆయన సూచించారు గిరిజన గ్రామాలలో బీట్రూడ్లు విషయం గానీ శబ్ద కరెంటు స్తంభాలు గిరిజన రైతులకు త్రీఫేస్ లైన్ మిషన్ భగీరథ ఆర్డబ్ల్యూఎస్ ద్వారా తర్పరసేసే మంచినీ టి విషయంలో కానీ ఆరోగ్యశాఖ ద్వారా బీద ప్రజానీకం అందించే సేవలు విషయంలో ఎటువంటి లోటుపాట్లు ఉండకూడదని పంచాయతీరాజ్ శాఖ ద్వారా నిర్మాణం చేపట్టిన బీట్రూట్లు నియోజకవర్గం లో త్వరగా పూర్తయ్యేలా చూడాలని ప్రోగ్రెస్ లో ఉన్నవి వెంటనే పనులు ప్రారంభించాలని భద్రాచలం డంపింగ్ యార్డ్ నిర్మాణం



పూర్తయినందున వాటికి సంబంధించిన మిస్త్రీ మార్చి 15 లోపు ప్రారంభించాలని మారుమూల గిరిజన గ్రామాలలో ఐటి డి ఎ ఇంజనీరింగ్ ద్వారా చేపట్టిన రోడ్డు పనులు త్వరతిగతి నా పూర్తి చేయాలని ఫారెస్టు వారి అనుమతులు ఏమైనా ఉంటే జిల్లా కలెక్టర్ పిఓ ద్వారా సంబంధిత శాఖ ధికారులు సంప్రదించి తీసుకొని వారం రోజుల్లో పనులు పూర్తిచేయ్యలనిఅన్నారు. గిరిజన గ్రామాలలో గిరిజన విద్యార్థిని విద్యార్థుల కోసం నడపబడుతున్న జిపిఎస్ పాఠశాలలు ఆశ్రమ పాఠశాలలు జిపి బిల్డింగ్స్ కమ్యూనిటీ హాల్స్ బీటి రోడ్స్ పనులు ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం కింద 200 యూనిట్లు వరకు ఫ్రీ కరెంటు ఇవ్వాలని రైతులకు ఇబ్బందులు కలగకుండా త్రీఫేస్ లైన్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేసి నిరంతరంగా విద్యుత్ సరఫరా చేసేలా చర్యలు చేపట్టాలని ఫారెస్ట్ వారి అబ్జెక్షన్ లో ఆగిన త్రీఫేస్ లైన్ వారిని సంప్రదించి క్లియరెన్స్ తెచ్చుకొని కరెంటు పోల్ సమర్చాలని లో వోల్టేజ్ సమస్య ఉన్న గ్రామాలలో అవసరమైతే అదనపు ట్రాన్స్ఫార్మ్ ఏర్పాటు చేయాలని కెపాసిటర్ అమర్చి విద్యుత్ సరఫరా అయ్యేలా చూడాలని అన్నారు భద్రాచలం నియోజకవర్గం లో భద్రాచలం పర్ణశాల ఆర్డబ్ల్యూఎస్ మిషన్ బైక్ రేఖ ద్వారా సరిగా నీరు సరఫరా జరగడం లేదని తన దృష్టికి వచ్చిందని వెంటనే గిరిజన ప్రజలకు మంచినీటి సమస్య లేకుండా చూడాలని ఏమైనా పనులు పెండింగ్లో ఉంటే జనవరి వరకు కంప్లీట్ చేసి ఎండాకాలం కూడా ఇబ్బందులు కలగకుండా పేద ప్రజల నిరంతర మంచి మీ సార్ కూడా కావాలన్నారు ఇరిగేషన్ శాఖ ద్వారా గిరిజన రైతులకు పంట పొలాలకు తప్పనిసరిగా సరిపడా నీరు అందించాలని కెనాల్ చెక్ డ్యాములు మరమ్మత్తులో ఉన్నవి పూర్తి చేయాలని అన్నారు గిరిజన సంక్షేమ శాఖలో పనిచేయుచున్న ఆశ్రయ పాఠశాలలో జిపిఎస్ పర్ణశాలలో టీచర్ల కొరత లేకుండా సర్దుబాటు చేయాలని తక్కువ పిల్లలు ఉన్న చోట ఎక్కువ టీచర్లు ఉండేది వారిని వేరే దగ్గర సర్దుబాటు చేయాలని గిరిజన పిల్లలు మాత్రం చదువు పరంగా ఎటువంటి ఇబ్బందులకు పడకూడదని ఆయన సూచించారు నికి శాఖ ద్వారా గిరిజన గ్రామాలు ఎన్ని పీహెచ్జీలలో సిబ్బంది గిరిజనులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని డాన్స్ పేషెంట్లకు ప్రత్యేక భద్రాచలంలోని వైద్యం అందించాలని ప్రయాణం భారం పడకుండా చెరలో డయాల్సి సెంటర్ ప్రారంభించే వైద్య సేవలు అందించాలని సూచించారు ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా వ్యవసాయం శాఖ వారికి ఇచ్చిన టార్గెట్ ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని అలాగే అర్హులైన ప్రతి గిరిజన రైతులకు తప్పనిసరిగా రైతు భువన స్పందించాలని ఎవరైనా రైతులు మరణిస్తే వారికి ప్రమాద బీమా పథకం కింద ఐదు లక్షలు అందించే విధంగా చూడాలని ప్రతి కొనుగోలు విషయంలో కూడా ప్రత్యేక జాగ్రత్త తీసుకోవాలని వడ్లు గాని పత్తి గాని తరుగు తేమని సేకలు చూపిస్తాం వచ్చినట్టుగా కోత విధించవద్దని అన్ని సమపాళ్లలో పరిశీలించి కొనుగోలు చేసి వారికి సకాలంలో డబ్బులు అందించాలని సూచించారు. సంబంధిత మెడికల్ ఆఫీసర్లు ఎవరైనా రైతు చనిపోతే వెంటనే ఎవరికి డెత్ సర్టిఫికల్ అందించాలని ఎవరైనా చేస్తే తన దృష్టికి వస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

**మహబూబాద్ ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ...** మల్టీ జోన్ పరిధిలోని గిరిజన గ్రామాలలో ముఖ్యంగా ఐటిడిఏ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆశ్రమం పాఠశాలలో టీచర్ల కొరత ఎక్కువగా ఉందని విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అన్ని చోట్ల టీచర్లను ఏర్పాటుచేయాలని , ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సహాయం కోసం వచ్చే గిరిజనులకు సరైన వసతులులేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యంగా బెడ్లు లేవని , వెంకటాపురం, దుమ్మగూడెంలో తప్పనిసరిగా గిరిజన విద్యార్థుల సౌకర్యార్థం డిగ్రీ కళాశా లలునెలకొల్పాలని,, కాస్మోటిక్ చార్జీలు పెరిగినందున ఆశ్రమం పాఠశాల లో చదువుతున్న విద్యార్థినిల కొరకు తప్పనిసరిగా వేడి నీరు అందుబాటులో ఉంచాలని ఆర్వో ప్లాంట్లు మరమ్మత్తులలో ఉన్న చోట త్వరగా రిపేరు చేయించి వారికి త్రాగునీరు అందేలా చూడాలని ఆయన సూచించారు.

**భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల%శీ% వెంకట్రావు మాట్లాడుతూ** అధికారుల సహకారంతో భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధిలో అధికారులు సహాయ సాకారాలు అందించాలని, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ సమాచార గృహ నిర్మాణ శాఖ మంత్రి ఎంతో పట్టుదలతో భద్రాచలం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి మంచి మనసుతో ముందుకు వచ్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది కాలంలోనే వచ్చి సొంత ఇంటి కల నెరవేరని నిరుపేదల కోసం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపకానికి శ్రీకారం చుట్టిందని ప్రజల కష్టాల్ని తీర్చే ప్రభుత్వ మనదని ఆయన పేర్కొన్నారు.. గోదారి వరదల ముప్పు గ్రామాలను సురక్షితంగా ఉంచడానికి నూతనంగా కరకట్ట నిర్మాణం చేపట్టి 40 శాతం వరకు పూర్తి చేయడం జరిగిందని, భద్రాచలం గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని, త్వరలోనే డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా ఉండేలాగా చర్యలు చేపడతామని, గిరిజన గ్రామంలోని సిసి రోడ్లు రైతులకు సాగునీరు, కరెంటు, కెనాల్సి, మిషన్ భగీరథ సరఫరా సక్రమంగా జరిగేలాగా చర్యలు చేపడతామని అన్నారు. అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన పేర్కొన్నారు.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ..** పంచాయతీరాజ్, ఇరిగేషన్, వైద్య ఆరోగ్యశాఖ, కరెంటు, వ్యవసాయ శాఖ, విద్యాశాఖ, మిషన్ భగీరథ,





ఐటిడి ఏ ఇంజనీరింగ్ శాఖ, సంబంధించిన పెండింగ్ పనులు ఏమైనా ఉంటే వెంటనే పూర్తి చేయాలని, పేద ప్రజలకు వైద్య పరంగా ,విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం, హాస్టల్స్ కళాశాలలో మౌలిక వసతులు, కోసం అధికారులు తమ శాఖలకు సంబంధించిన పనులు వెంటనే పూర్తిచేయాలని ఏమని ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకుని రావాలని అని సూచించారు.. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ,జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ,మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, మల్టీ జోన్ అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి లారీ అసోసియేషన్ ఎన్నికల ఆపడం ప్రజాస్వామ్యం

### నియంత పోకడలు ఆపకపోతే ప్రజలే బుద్ధి చెబుతారు

### సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్)** – సింగరేణి లారీ అసోసియేషన్ ఎన్నికలు గత మూడేళ్లుగా జరగకుండా అనేక ఇబ్బందులు పడుతూ అసోసియేషన్ రెండు వర్గాలుగా చీలిపోయి కొట్లాడుకుంటూ అంతిమంగా ఎన్నికల ద్వారానే అసోసియేషన్ అభివృద్ధి సాధ్యమనే గుర్తించి ఐక్యతతో ఎన్నికలు నిర్వహించుకొని ముందుకు పోవాలనుకోవడం హర్షణీయం, అలాంటి పరిణామాలను ప్రజాస్వామ్యవాదులు ప్రజల చేత ఎన్నికల్లో గెలుపొందుతున్న వారు ప్రోత్సహించాల్సింది పోయి ఎన్నికలు నిర్వహించుకునీ ముందుకు పోయేందుకు అసోసియేషన్ అన్ని సిద్ధం చేసుకోగా కొంతమంది వ్యక్తులు తమ పబ్బం గడుపుకునేందుకు తమ పెత్తనం నిలుపుకునేందుకు ఎన్నికలను ఆపడం ప్రజాస్వామ్యమని సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ అన్నారు. కొంతమంది వ్యక్తులు ప్రజా ప్రతినిధులు బూర్జవ రాజకీయాల కంటే నియంతల కంటే ఎక్కువగా కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రతి గల్లీలో ప్రతి వార్డులో ప్రతి పనిలో తమ మాట చెల్లాలంటూ రుకుములు జారీ చేస్తుండడం బాధాకరం అని ఆయన తెలిపారు. గతంలో కూడా అసోసియేషన్ లో జరిగిన గొడవలకు రాజకీయ కుట్రలు కుతంత్రాలే కారణమని అసోసియేషన్ నాయకులు కూడా గుర్తించాలన్నారు. కొంతమందికి కొత్తగూడెం నియోజకవర్గంలో ఐదేళ్లు గడిచాక ప్రజాస్వామ్యం ప్రజాస్వామ్యం అని మొత్తుకునే పరిస్థితి వస్తుందని అప్పుడు కనుచూపుమేరాల మద్దతు తెలిపే వారు కూడా కరువవుతారని అలాంటి పరిస్థితులు తెచ్చుకోవద్దని హితవు పలికారు. ప్రజలకు కార్మికులకు కర్షకులకు అండగా ఉండి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన కొంతమంది వ్యక్తులు పదవే శాసనంగా పరమావధిగా ఇక పదవి శాశ్వతంగా ఉంటుందని కుంటూ నియోజకవర్గంలో పెత్తనం చెలాయిస్తున్నారని ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని ఆయన అన్నారు. ఇప్పటికైనా కొత్తగూడెంలో జరుగుతున్న రాజకీయ కుట్రలు కుతంత్రాలను ప్రజాస్వామ్యవాదులు ప్రజలు గుర్తించాలని తామే అన్నీ అనుకుంటున్నా వారికి బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. లారీ అసోసియేషన్ ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. లారీ అసోసియేషన్ ఎన్నికలు సజావుగా జరుపుకునే విధంగా ఇరువర్గాలు ముందుకు పోవాలని సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ సంపూర్ణ మద్దతు తెలుపుతూ అండగా ఉంటామన్నారు.

# మాలల సింహ గర్జన వాల్ పోస్టర్ ఆవిష్కరణ





### పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్, జిల్లా నేత వెంకటరెడ్డి

**జూలూరుపాడు, సూర్య (మేజర్‌న్యూస్)** – డిసెంబర్ 1వ తేది న హైదరాబాద్ లో జరిగే మాలల సింహగర్జన వాల్ పోస్టర్ ను శనివారం వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ నివాసంలో మండల మాల మహానాడు నాయకుల సమక్షంలో ఆవిష్కరించారు. జూలూరుపాడు మండల కేంద్రంలొ ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి నవోదయ కాంప్లెక్స్ వద్ద ఆవిష్కరణ చేసారు. హైదరాబాద్ లో జరిగే మాల మహానాడు సింహ గర్జన సభకు మండల పరిధిలోని మాల ప్రజానికం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాల మహానాడు మండల అధ్యక్షులు బడుగు వీరస్వామి కోరారు. ఈ కార్యక్రమంలో మండల మాల మహనాడు వర్కింగ్ ప్రెసిడెంట్ కాశీమల్ల రజినిబాబు, యూత్ అధ్యక్షుడు కల్లోజి దినేష్, మంద కమలాకర్, కల్లోజి వెంకటి, మంద పుల్లయ్య, గతం బన్ను, పనితి గోపాలకృష్ణ, వేమూరి బాలయ్య, పసుపులేటి పవన్, గడిదేసి కరుణాకర్, కోనపుడి రాము, మంద గోపయ్య, మంద నాగేశ్వరరావు, ప్రోతిన్, రమేష్, జనార్ధన్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కూటమి ఘనవిజయం పట్ల హర్షం వ్యక్తం చేసిన చిలుకూరి



**జూలూరుపాడు, సూర్య (మేజర్‌న్యూస్)** – మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి కూటమి ఘనవిజయం సాధించడం పట్ల బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ హర్షం వ్యక్తం చేసారు. రమేష్ మాట్లాడుతూ మహారాష్ట్రలో తెలుగు ఓటర్లు ఉన్న ప్రాంతాల్లో బిజెపి ఎక్కువ సీట్లు గెలుచుకుందని, తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న మంత్రులు, నాయకులు మహారాష్ట్రకు వెళ్లి ప్రచారం చేసినా అక్కడి తెలుగు ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మలేదని తెలిపారు. తెలంగాణలో ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మహారాష్ట్రలో ప్రచారం చేయడం వల్ల కాంగ్రెస్ పార్టీని మహారాష్ట్ర తెలుగు ఓటర్లు నమ్మలేదని, ఇకనైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీటిని నెరవేర్చాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ డిమాండ్ చేసారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడం పట్ల హర్ష వ్యక్తం చేసారు. తెలంగాణ రాష్ట్రంలొ బిజెపి పార్టీకి ప్రజాదరణ రోజురోజుకి పెరుగుతుందని, రానున్న రోజుల్లో బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని అభిప్రాయం వ్యక్తం చేసారు.

## డిజిపి జితేందర్ చేత ప్రశంసా పత్రం అందుకున్న ఎస్సై రాణా ప్రతాప్

### విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభకు దక్కిన గౌరవం

### ఎస్సై రాణా ప్రతాప్‌కు అభినందనల వెల్లువ



**జూలూరుపాడు, సూర్య (మేజర్‌న్యూస్)** – జూలూరుపాడు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బానోత్ రాణా ప్రతాప్ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ ఐపీఎస్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని,ప్రత్యేక రివార్డును అందుకున్నారు. సమాజానికి సవాలుగా మారుతున్న మాదకద్రవ్యాల రవాణా, మత్తుపదార్థాల నియంత్రణకు ఎస్సై రాణా ప్రతాప్ విధి నిర్వహణలో బాధ్యతగా మెలుగుతూ వాటిని నియంత్రించారు. విధులలో భాగంగా గంజాయి పట్టివేత,కేసులలో నేరస్తులకు 20 ఏళ్లు జైలు శిక్ష పడే విధంగా రాణా ప్రతాప్ కేసును సమర్ధవంతంగా విచారణ చేపట్టారు. ఆయన సమర్థతను గుర్తించిన రాష్ట్ర పోలీస్ శాఖ ఉన్నతాధికారులు శనివారం హైదరాబాద్ లక్డికాపూల్‌లోని డీజీపీ కార్యాలయంలో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో ఎస్సై రాణా ప్రతాప్ ను ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్ ఐపీఎస్,స్టేట్ యాంటీ నార్కోటిక్ బ్యూరో సందీప్ శాండిల్య ఐపీఎస్, ప్రాసిక్యూషన్ డైరెక్టర్ జయంతి పలువురు ఉన్నతాధికారుల సమక్షంలో ప్రశంసా పత్రాన్ని రివార్డుని అందుకున్నారు. ఎస్సై రాణాప్రతాప్‌కు ప్రశంస పత్రం రివార్డు పొందడంతో పలువురు రాజకీయ నాయకులు, సహచర పోలీస్ అధికారులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన రెడ్డి సమాఖ్య నాయకులు



**మణుగూరు, సూర్య (మేజర్‌న్యూస్)** – రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డినిగ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మణుగూరు రెడ్డి సమాఖ్య అధ్యక్షులు నాసిరెడ్డి విజయ్ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కలిశారు. శనివారం హైద్రాబాద్‌లో మర్యాద పూర్వకంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి శాలువా కప్పి, వ్యవసాయ రంగానికి చిహ్నమైన ఎద్దుల బండి అందజేశారు. అనంతరం మండలంలో రెడ్డి సంఘం భవన్‌కు నిధులు మంజూరు చేయాలని, స్థలాన్ని కేటాయించాలని మంత్రి పొంగులేటిని కోరారు. ఈ కార్యక్రమంలో మణుగూరు, పినపాక మండల రెడ్డి సంఘం నాయకులు ఉడుముల తిరుపతిరెడ్డి, సీరపు గణేష్‌రెడ్డి, మైత్రి గ్రూప్స్ అధినేత సానికొమ్మ వెంకటరెడ్డి, సానికొమ్మ వెంకటేశ్వరరెడ్డి బిఎస్‌ఎన్‌ఎల్, గాయం ఆవినాష్ రెడ్డి, బంకు శ్రీనివాసరెడ్డి, జయపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 25న కమ్మవారి కార్తీక మాస వనభోజన మహోత్సవం : కమ్మసేవాసమితి



**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)** – ఈ నెల 25 న కొత్తగూడెం కమ్మసేవా సమితి ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజన మహోత్సవం నిర్వహించనున్నట్లు సంఘ నాయకులు తెలిపారు. ఈ మేరకు నాయకులు శనివారం వనభోజన మహోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం మండల పరిధిలోని సెంట్రల్‌పార్క్‌లో జరిగే ఈ కార్యక్రమానికి వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావులు ముఖ్యఅతిధులుగా పాల్గొననున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమం, సాంస్కృతిక కార్యక్రమం, సన్మాన కార్యక్రమం, వినోద కార్యక్రమములు నిర్వహించబడునని కొత్తగూడెం కమ్మవారు అధికసంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## బిజెపి ఆధ్వర్యంలో మహారాష్ట్ర అసెంబ్లీ విజయోత్సవాలు

### బాణాసంచ కాల్చి స్వీట్లు పంచిన కార్యకర్తలు



**పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్)** – పాలవంచ పట్టణంలో బీజేపీ శ్రేణులు కో–కన్వీనర్ బుడగం రవికుమార్ ఆధ్వర్యంలో మహారాష్ట్ర, దేశవ్యాప్తంగా జరిగిన ఎన్నికలల్లో బీజేపీ విజయం సాధించిన సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచి విజయోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎడ్లపల్లి శ్రీనివాస్‌కుమార్, రాజు, సుధాకర్, వీరన్న, రంజిత్, రవినాయక్, గిరిగౌడ్, శ్రీను, తిరుపత్తయ్య, బాలు, ధనలక్ష్మి, లక్ష్మణ, నరేష్, కుమార్, ప్రతాపు, రాపాక రమేష్, పాషా, ఆనంద్‌ప్రసాద్, హరిశంకర్, పాల్గొన్నారు.

## విద్యార్థులు మారక ద్రవ్యాలకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

### హెడ్ కానిస్టేబుల్ పి.లక్ష్మారెడ్డి



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)** – విద్యార్థులు మంచి నడవడికను అలవర్చుకొని మారకద్రవ్యాలకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఇల్లందు పోలీస్ హెడ్ కానిస్టేబుల్ పి.లక్ష్మారెడ్డి అన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ ఆదేశాలతో ఇల్లందు డిఎస్పి చంద్రభాను, సీఐ బత్తుల సత్యనారాయణ సూచన మేరకు మండలపరిధిలోని ఏహెచ్.ఎస్ బొజ్జాయిగూడెం పాఠశాలలో శనివారం నిర్వహించిన మార్గద్రవ్యాలపై అవగాహన సదస్సులో లక్ష్మారెడ్డి మాట్లాడారు. అంతేకాకుండా సైబర్ నేరాల పట్ల కూడా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, చదువు పైనే ధ్యాస వహించి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచిపేరు ప్రతిష్టలు తేవాలని, ఉన్నత చదువుల్లో రాణించి మంచి ఉద్యోగాలను సాధించాలన్నారు. అనంతరం ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దనసరి నాగమణి మాట్లాడుతూ పోలీస్‌శాఖ వారు విద్యార్థులకు ఇంత చక్కటి కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి విద్యార్థులకు మంచి అవగాహన కల్పించిన పోలీస్‌శాఖ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పోలీస్‌శాఖ వారు సూచించిన విషయాలను పాటిస్తూ చెడు అలవాటులకు దూరంగా ఉండాలని తెలిపారు. విద్యార్థి దశ నుంచే సమాజంలో మంచిపేరు తెచ్చుకొని మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్‌శాఖ సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 26న నిరసనను జయప్రదం చేయండి..

**-జిల్లా కార్యదర్శి వై ప్రకాష్**

**-బిజెపి కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలను రద్దు చెయ్యాలి.. రైతులకు అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి.. వై ప్రకాష్**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి నవంబర్23)మండలం పరిధిలోని పేరేపల్లి గ్రామంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం శనివారం వై ప్రకాష్ మాట్లాడుతూ..బిజెపి మోడీ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలను కార్మికుల నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ లక్షలాదిమంది రైతుల కార్మికులతో 13 నెలల పాటు సాగిన వీరోచిత ఢిల్లీ రైతాంగ ఉద్యమంలో 800 మంది అమరులైన ఉద్యమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉద్యమానికి దేశ ప్రజలకు క్షమార్పణలు చెప్పి రైతులకు కార్మికులకు నష్టదాయకమైన చట్టాలను రద్దు చేస్తానని ఎం ఎస్ పి పంటల గిట్టుబాటు ధర చట్టం అమలు చేస్తానని పార్లమెంట్ సాక్షిగా లిఖితపూర్వకంగా రాసి ఇచ్చి వాటిని రద్దు చేయకుండా దేశంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి తిరిగి అట్టి చట్టాలను మరల దొడ్డి దారిన ప్రవేశపెట్టి అమలకు పూనుకున్నాడని ఎన్నో త్యాగాలతో సాధించుకున్న రైతు కార్మిక చట్టాలను రద్దు చేస్తూ దేశంలో ఉన్న అన్ని రకాల ప్రభుత్వ పరిశ్రమలను భూములను బహుళ జాతి కంపెనీలకు బడ పారిశ్రామికవేత్తలకు తాకట్టు పెట్టినాడని దీని మూలంగా అన్ని వర్గాల ప్రజలు తీవ్ర సంక్షోభానికి గురి అయ్యి బజారున పడి పరిస్థితికి వచ్చింది.సాధించుకున్న హక్కులను చట్టాలను కాపాడుకొనుటకై అన్ని వర్గాల ప్రజలు ఐక్యమై ఉద్యమించాలని అందులో భాగంగా ఎస్ కే యం ఆధ్వర్యంలో ఈనెల 26 న ఖమ్మం కలెక్టరేట్ ముందు జరిగే నిరసన ధర్నా కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరినారు ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ మండల నాయకులు అలెం గురవయ్య చంద్రయ్య బైరుమల లక్ష్మయ్య వై జానకి సుగుణ కోటక్క మంగమ్మ నాగేశ్వరరావు కోటయ్య సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి యాదవ బంధుమిత్రుల వన సమారాధన కార్యక్రమంను జయప్రదం చేయండి!

**- అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్**



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఈరోజు ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మ హాసభ ఆధ్వర్యంలో జరిగే యాదవ కురుమ బంధుమిత్రుల వనభోజన కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపుని చ్చారు. శనివారం నాడు కామేపల్లి మండలం పండితాపురం గ్రామం లో జరిగిన యాదవ సభ్యుల సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ యాదవ మనసు మారధన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు తమదిగా భావించి విజయవంతం చేయాలని, ప్రకృతిని ఆస్వాదిం చడమే ప్రధాన ఉద్దేశంగా అన్ని కులాల భోజనాల కార్యక్రమం కార్తీక మాసంలో జరుగుతుందని, పురాణాల ప్రకారం అనాదిగా శ్రీకృష్ణుని ఆదేశానుసారం యాదవులు మొట్టమొదట వనభోజన కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, దానిలో భాగంగా ఖమ్మం నగరంలోని చెరుకూరి మామిడి తోటలో ఈనెల 24న జరిగే యాదవ వన సమారాధన కార్యక్రమం వర్గాలు, పార్టీలకు అతీతంగా భారీ ఎత్తున జరుగుతుందని తెలిపారు. , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కురుమ,అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఐలబోయిన రమేష్ యాదవ్,గొర్ల యశ్వంత్ యాదవ్, కొమురెల్లి మల్లన్న దేవస్థానం మాజీ చైర్మన్ సంపత్ కురుమ మరియు యాదవ సంఘం జాతీయ రాష్ట్ర జిల్లా నాయకులు మరియు జిల్లాలోని యాదవ కులానికి కురుమ కులానికి సంబంధించిన ప్రజా ప్రతినిధులు, వ్యాపారులు డాక్టర్లు న్యాయవాదులు, తదితరులు భారీ ఎత్తున పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల మల్లికార్జున యాదవ్, చింతల వెంకయ్య యాదవ్, అరిపిన్ని అశోక్ యాదవ్, అర్వలాల కృష్ణ, కేత బోయిన రాంబాబు అర్వసత్యం, అల్లిక బక్కయ్య, అరవ బాబు అరవ గంగయ్య,మరియు తదితరులు పాల్గొన్నారు

# మా ఖనిజ సంపదతో కోట్లు ఆర్జిస్తున్నారు సరే మా ఆరోగ్యాల గోస పట్టదా?

**- సత్తుపల్లి నుండి ప్రజా రవాణా కోసం రైళ్లు ప్రారంభం చేయాలి:నున్నా నాగేశ్వరరావు సీపీఎం జిల్లా కార్యదర్శి .**

**-సీపీఎం జిల్లా మహాసభలలో పోరుకు సన్నద్ధం!, -డిసెంబర్ 18,19 తేదీలలో సత్తుపల్లి లో సీపీఎం జిల్లా మహాసభలు.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



మా పచ్చని పొలాలను నల్ల బంగారం కోసం కొనుగోలు చేసి ఖనిజ సంపద తో కోట్ల రూపాయల సొమ్మును ఆర్జిస్తూ సింగరేణి సంస్థ ప్రజారోగ్యాన్ని గాలికొదిలేసిందని ప్రజల గోస పట్టదా అని సీపీఎం ఖమ్మంజిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. స్థానిక రావి వీర వెంకయ్య భవనంలో సీపీఎం పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వ రరావు అధ్యక్షతన నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొన్న నున్నా మాట్లాడుతూ తక్కువ ధరతో తమ అవసరాల కోసం దూర ప్రాంతాలకు పోవడానికి సత్తుపల్లి ప్రాంత వాసులకు ప్రజా రవాణా కోసం రైల్వే రైళ్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా బొగ్గు రవాణా కు మాత్రమే గూ డ్స్ రైళ్లు నడపడం దుర్మార్గమని వెంటనే కొవ్వూరు - రాజమండ్రి రైల్వే లైన్ ప్రారంభం చేయాలని సీపీఎం జిల్లా మహాసభలలో తీర్మానం చేస్తున్నట్లు,మహాసభల వేదిక నుండి పోరుకు సన్నద్ధం అవనున్నట్లు తెలిపారు.దుమ్ముగూడెం ప్రాజెక్ట్(సీతారామ ప్రాజెక్ట్) నుండి సత్తుపల్లి నియోజకవర్గంలో పంట చేలకు సాగునీరు అందించే దానికోసం,2013 నూతన భూసేకరణ చట్టం ప్రకారం సింగరేణి,గ్రీన్ ఫీల్డ్ భూనిర్వాసితులకు పూర్తి నష్టపరిహారం కోసం,సింగరేణి వల్ల ఏర్పడుతున్న కాలుష్య నివారణ చర్యలు తీసుకోవాలని 28 స%శీ%వత్సరాల తరువాయి తిరిగి సత్తుపల్లి పట్టణంలో డిసెంబర్ 18,19 తేదీలలో జరిగే 22 వ సీపీఎం ఖమ్మం జిల్లా మహాసభలలో తీర్మానాలు చేయనున్నామని,సీపీఎం సభలు సీపీఎం వే కాదు ప్రజల సమస్యల పరిష్కారం కోసం జరిగే సభలని ప్రజలు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటి సభ్యురాలు మాచర్ల భారతి,జిల్లా కమిటి సభ్యులు మోరంపూడి పాండు రంగారావు,రైతుసంఘం జిల్లా నాయకులు రావుల రాజబాబు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్,ప్రజానాట్య మండలి నాయకులు ఐనంపూడి సనందనరావు, చావా రమేష్ లు పాల్గొన్నారు.

# మహారాష్ట్రలో ఘన విజయం పట్ల తాండ్ర వినోద్ రావు హర్షం

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



కీలకమైన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని మహా యుతి కూటమి కాంగ్రెస్ జట్టును మట్టికరిపించి ఘన విజయం సాధించడం పట్ల ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు హర్షం వ్యక్తం చేశారు. మోడీ, అమిత్ షా, నడ్డా నేతృత్వంలో బీజేపీ పట్ల ప్రజలకున్న అమితమైన విశ్వాసానికి ఈ ఎన్నికల ఫలితాలు దర్పణం పడతాయని ఆయన వ్యాఖ్యానించారు. హిందూ సమాజంపై విషం చిమ్మే శక్తుల కెప్టెన్ గా రాహుల్ గాంధీ చేసిన అసత్య ప్రచారాన్ని ప్రజలు ఓటు తో తిప్పి కొట్టారని వ్యాఖ్యానించారు.

తెలుగు ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఇన్ఫ్లుఎన్సర్స్ తో టచ్ లో ఉన్న వినోద్ రావు మహారాష్ట్ర ఫలితాలు వెలువడగానే బంధు మిత్రులు, కుటుంబ సభ్యులు, కార్యకర్తలతో కలిసి మిఠాయిలు పంచి సంబరాలు జరిపారు."ఇది దేశంలో బీజేపీ ప్రభంజనానికి, మోడీ జీ అద్భుత పాలనకు నిలువెత్తు నిదర్శనం అని గత ఎన్నికల్లో సువర్ణావకాశం చేజార్చుకున్న ఖమ్మం ఓటర్లు సైతం జరిగిన తప్పునకు చింతిస్తున్నారన్నారు. తెలంగాణలో కమల వికాసానికి మహారాష్ట్ర ప్రజల తీర్పు రూఢి చేస్తోందని వినోద్ రావు అన్నారు.

మహారాష్ట్ర లో ప్రచారం చేసి విజయానికి దోహదపడిన తెలంగాణ బీజేపీ నేతలు, మంత్రులకు ఆయన అభినందనలు తెలిపారు.

# ఈనెల 26న జరిగే కలెక్టర్ కార్యాలయాల ముట్టడిని జయప్రదం చేయండి

**-సంయుక్త ప్రశాంత్ మోర్చా, జాయింట్ ప్లాట్ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ పిలుపు**



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):ఈనెల 26న జరిగే కలెక్టర్ కార్యాలయాల ముట్టడిని జయప్రదం చేయలని సంయుక్త ప్రశాంత్ మోర్చా, జాయింట్ ప్లాట్ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ నాయకులు సంయుక్తంగా పిలునిచ్చారు. సంజీవరెడ్డి భవన్ లో జరిగిన అఖిలపక్ష కార్మిక రైతు వ్యవసాయ కార్మిక సంఘాల నాయకుల సంయుక్త సమావేశంలో అఖిల పక్ష నాయకులు మాట్లాడుతూ 2022 సంవత్సరంలో మహత్తర రైతు పోరాటానికి తలగ్గిన మోడీ న్యాయమైన డిమాండ్స్ ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని వారు గుర్తు చేశారు. మూడు వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేస్తామని ఎన్నికల కు ముందు హామీ ఇచ్చి మాట తప్పారన్నారు. పండించిన పంటలకు కనీసం మద్దతు ధర ఇస్తామని నమ్మబలికి రైతులను మోడీ మోసం చేశారన్నారు. గతంతో పోలిస్తే పంటలకు పెట్టుబడి 12 నుండి 15 శాతం పెరిగిందన్నారు. కానీ మద్దతు ధర మాత్రం పెరగటం లేదని వారు మాపోయారు. 8 గంటల పని విధానం కై పోరాడి కార్మికులు తెచ్చుకున్న పనిగంటలను 10 గంటలకు మార్చారని , 44 లేబర్ చట్టాలను రద్దుచేసి పెట్టుకుని దారులకు అనుకూలమైన నాలుగు లేబర్ కోడ్ లను తీస ుకొచ్చారన్నారు. నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలన్నారు. కనీస వేతనం 26000 మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులు అమలు చేయాలని రోజు కనీస వేతనం 600 రూపాయలుగా ఇవ్వాలని పెండింగ్లో ఉన్న ప్రొఫైల్ ను చెల్లించాలని వ్యవ సాయ కార్మికులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండివై పాషా , నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు, ఏఐటియుసి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గాదె లక్ష్మీనారాయణ తోట రామా ంజనేయులు , సిఐటియు జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణు , ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ , టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ , బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎర్ర శ్రీనివాసరావు , మెరుగు సత్యనారాయణ శ్రీనివాస్, టి యు సి ఐ నగర అధ్యక్షులు ఎం లక్ష్మీనారాయణ , ఐఎన్టియుసి పట్టణ నాయకులు సంగయ్య ,వేణు , రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# 26న కలెక్టరేట్ ముందు ధర్నాను జయప్రదం చేయండి

**– కార్మిక,రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు పిలుపు .**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

కేంద్ర పాలకుల కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాల వలన దేశంలో ప్రజలు రైతులు కార్మికులు అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారని తీవ్రంగా నష్టం జరుగుతుందని అన్ని పంటలు మద్దతు ధర వ్యవసాయ ఖర్చుకు 50 శాతం అదనంగా జోడించి అమలు చేయాలని రుణమాఫీ చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26 న కలెక్టరేట్ ముందు జరుగు ధర్నాను జయప్రదం చేయాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు బీరెల్లి లాజర్, డివిజన్ అధ్యక్షుడు గంట శ్రీనివాస్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు జాజిరి శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక నీలం రామచంద్రయ్య భవనంలో జరిగిన కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల సమావేశం టి యు సి ఐ జిల్లా నాయకులు అమర్లపూడి శరత్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక నల్ల చట్టాలను అమలు చేయడం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని దీనికి వ్యతిరేకంగా దేశంలో రైతులు అనేక ఉద్యమాలు నిర్వహించి దేశ రాజధాని చుట్టూ రైతులు 13 నెలలు శ్రమించి ఉద్యమం నిర్వహించారని రైతు ఉద్యమంతో కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గిందని బిజెపి మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయాలని ప్రయత్నాలు జరుపుతుందని వారు అన్నారు. మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కార్మిక కోడ్స్ వల్ల కనీస వేతనం ఉద్యోగ భద్రత సామాజిక భద్రత ఎనిమిది గంటల పని దినం ట్రేడ్ యూనియన్ హక్కు వంటి హామీలను రద్దు చేస్తున్నారని, ఈ నాలుగు లేబర్ కోడును రద్దు చేయాలని కార్మిక సంఘాలు సంవత్సరాలుగా పోరాడుతున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం పట్టించుకోకుండా వాడిని అమలు చేయడం కోసం పూనుకుంటుందని వారు అన్నారు. అన్ని పంటల ఉత్పత్తి ఖర్చుకు 50 శాతం కలిసి మద్దతు ధరలను ప్రకటించాలని చట్టబద్ధ కొనుగోలు హామీ ఇవ్వాలని, నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి, కాంట్రాక్టర్ విధానాన్ని నిషేధించాలని, రైతులందరికీ పూర్తిగా పంట రుణాలను మాఫీ చేయాలని కనీస వేతనం నెలకు 26,000రు,పెన్షన్ 10000 రు,అందరికీ ఇవ్వాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులు అమలు చేయాలి రోజుకు వేతనం 600 రూపాయలు ఇవ్వాలని, వ్యవసాయ కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొరస వెంకటేష్, సున్నం కృష్ణ, కృష్ణ, తెలంగాణ రైతు సంఘం నాయకులు కుమారస్వామి, సన్మానరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉసిరి చెట్టు క్రింద దీపారాధన

## –వనభోజనాలు విశిష్టత





**వైరాసూర్యమేజర్ న్యూస్:ః**

కార్తీకమాసం వచ్చిందంటే చాలు వనభోజనాల కోసం ఉసిరిచెట్టు ఎక్కడవుందా అని జనులు అన్వేషిస్తుంటారు. ఈ మాసంలో ఎంతో పవిత్రమైనదిగా పూజించే ఉసిరి చెట్టు కింద ఒక్క పూటైన భోజనం చేయాలన్నదిహైందవ సంప్రదాయం. అందుబాటులోచెట్టు లేకపోతే దాని కొమ్మయినావెంటతీసుకువెళ్ళికార్తీకమాసం వచ్చిందంటే చాలు వన భోజనాల కోసం ఉసిరిచెట్టు ఎక్కడవుందా అని జనులు అన్వేషిస్తుంటారు. ఈ మాసంలో ఎంతో పవిత్రమైనదిగా పూజించే ఉసిరి చెట్టు కింద ఒక్క పూటైన భోజనం చేయాలన్నది హైందవ సంప్రదాయం. అందుబాటులో చెట్టు లేకపోతే దాని కొమ్మయినా వెంట తీసుకువెళ్ళి మరీ భోజనం చేస్తుంటారు. ఎందుకంటే కార్తీకమాసంలో శ్రీ మహావిష్ణువు, లక్ష్మీ దేవి ఇద్దరూ కొలువై ఉంటారన్నది విష్ణుపురాణ కథనం. ఉసిరిని భూమాతగాను కొలుస్తారు. దేవదానవ సంగ్రామంలో కొన్ని అమృత బిందువులు పొరపాటున భూమ్మీద పడటంతో పుట్టిందే ఉసిరి అన్నది ఓ కథనం. ఏది సకల మానవాళిని రక్షిస్తుందనీ విశ్వసిస్తారు. వృద్ధాప్యాన్ని దరిచేరనివ్వని ఔషద మొక్కలలో ఉసిరికి ఉసిరే సాటి అని చెపుతుంది చరకసంహిత. అందుకేప్రతి వ్యక్తీ తన జీవితకాలంలోఐదుఉసిరి చెట్లునాటాలని చెబుతుంటారు.సూత మహర్షి మునులందరితో కూడి నైమిశారణ్యంలో కార్తీక పౌర్ణమి నాడు ఉసిరి చెట్టు క్రింద వనభోజనాలను చేసినట్లు కార్తీక పురాణంలో వర్ణించబడినది. ఉసిరి చెట్టు అనేక ఔషధ గుణాలను కల్గిన వృక్షం మరియు దామోదరునికి (శ్రీహరికి) అత్యంత ప్రీతిపాత్రమైన వృక్షం అందుకే వనభోజనాలకు ఉసిరి చెట్టు నీడ శ్రేష్టం వనభోజనాల ప్రారంభానికి ముందు, ఉసిరి చెట్టు మొదట్లో విష్ణుమూర్తి పటాన్ని లేదా విగ్రహాన్ని ఉంచిపూజించి ఆ తరువాత ఆనందంగా పెద్దలుపిల్లలు బంధువులుమిత్రులతోకలసి వనభోజనాలు చేస్తారు.శ్రీకృష్ణ భగవానుడు తన సోదరుడు బలరాముడి తోను మరియు తోటి గోప బాలకులతో కలసి ఉసిరి మొదలైన మహా వృక్షాల నీడన యమునా నదీ తీరాన, బృందా వనంలో అత్యంత ఆనందంగా వనభోజనాలను చేసాడని భాగవతంలో వర్ణించబడినది. ఉసిరిచెట్టు క్రింద శ్రీమహావిష్ణువును ఉసిరికాయలతో దీపారాధన చేసేవారిని చూడటానికి యమునికి కూడ శక్తి చాలదట. ఉసిరి చెట్లు ఉన్నతోటలో వనభోజనాలుచేస్తేవారి మహాపాతకాలుసైతంతొలగిపోయి.ధాత్రి అంటే ఉసిరిక. ఉసిరిక లక్ష్మీదేవికి ఆవాసమై ఎంతో ఇష్టమైనది. కార్తీకమాసంలో ఈ ఉసిరిక వృక్షం కింది భోజనం చేయడం ఎంతో అదృష్టాన్నిస్తుంది. ఉసిరి వృక్షం మొదట్లో ధాత్రీదేవిని చెప్పారు దామోదర స్వామిని పూజించి మధుర పదార్థాలను నివేదించాలిబంధుమిత్రులతో కలిసి ఉసిరిక చెట్టు ఉన్న వనంలో భోజనాలు చేయడం వనభోజనాలుగా ప్రసిద్ధి. ఉసిరి చెట్టుమీద ఈ కార్తీక మాసంలో నారాయణుడుంటాడనీ అందుకనే ఆ చెట్టుని ధాత్రీ నారాయణుడుగా భావించిపూజ చెయ్యాలనీ చెప్పారుశాస్త్రాల్లోచెప్పారు. ఉసిరి చెట్టుకి ఎనిమిది వైపులా దీపాలు పెట్టి ఎనిమిది ప్రదక్షిణలు చెయ్యాలని, ఈ ఉసిరి పత్రితో విష్ణువుకి పూజ చెయ్యాలని పెద్దలు అంటుంటారు.ఈ కాలంలోనే ఉసిరి కాయలు బాగా వస్తాయి. ఉసిరి మన ఆరోగ్యానికి సంజీవినిలాంటిది. రోజూ ఉసిరి ఏదో ఒక రూపంలో మనం తినాలి. ఇందులో షడ్రుచులలోని చేదు తప్ప మిగతా ఐదు రుచులు వున్నాయి. ఇది మన జీర్ణశక్తిని కాపాడుతుంది. మన శరీర ఉష్ణోగ్రత తగ్గిస్తుంది. శరీరంలో సమతుల్యం తీసుకువస్తుంది. ఈ చెట్టుగాలి కూడా చాలా మంచిది. అందుకే ఈ నెలలో ఈ చెట్టు దగ్గర దీపాలుపూజలుప్రదక్షిణలు వన భోజనాలు అంటూ ఎక్కువసేపు ఈ చెట్టుదగ్గర గడపాలని చెప్పారు.

# జే.వి.ఆర్ ఓసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**– ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతికుమార్**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక సింగరేణి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు జే.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ ఉద్యోగుల పలు సమస్యలు పరిష్కరించాలని ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ సెక్రటరీ క్రాంతి కుమార్ అధ్యక్షతన ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో గని మేనేజర్ నరసింహారావుకు వినతి పత్రం అందజేశారు. తీగల క్రాంతికుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ కు సత్తుపల్లి గనులు తలమానికమని తెలియజేశారు. సింగరేణి సంస్థ వార్షిక లక్ష్యంలో జే.వి.యర్ ఓసి ఉత్పత్తి లక్ష్యం 12 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ యాజమాన్యానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. అదేవిధంగా ఉద్యోగుల పలు సమస్యలు పరిష్కారానికి యాజమాన్యం కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా జే.వి.ఆర్ ఓసీలో ప్రతి డిపార్ట్మెంట్లో ఐ.ఈ.డి నామ్స్ ప్రకారం మ్యాన్ పవర్ ఏర్పాటు చేయాలని కోరారు. జే.వి.ఆర్ ఓసి లో సూపర్వైజర్ స్టాఫ్ ఓవర్ మెన్ రూమ్ ఎక్స్టెన్షన్ చేపించాలని , జె.వి.ఆర్ ఓసి లో ప్రస్తుతం ఉన్న మిషనరీ డంపర్లు , శవల్స్ , మోటర్ గ్రేడర్ , క్రేన్స్ , వాటర్ టాంకర్స్ అత్యధిక గంటలు నడిచాయని , కొన్ని మిషనరీలు సర్వేడ్ ఆఫ్ దగ్గరలో ఉన్నాయని తెలియజేశారు. అత్యధిక ఉత్పత్తి తీస్తున్నటువంటి జే.వి.ఆర్ఓసిలో నూతనంగా డంపర్లు , శవల్స్ ఇతర హెచ్.ఇ.ఎం.ఎం మిషనరీ కొనుగోలు చేయాలని యాజమాన్యాన్ని కోరారు. వర్క్ షాప్ లో మెకానికల్ ఫోర్ మెన్ నియమించాలని , టెక్నీషియన్స్ , హెల్పర్స్ , ఈపి గ్రీజర్స్ , ఈపీ హెల్పర్స్ , యాక్టింగ్ ఉద్యోగులకు ప్రమోషన్స్ ఇవ్వాలని కోరారు. జె.వి.ఆర్ ఓసి నుండి అత్యధిక ఉత్పత్తి సాధిస్తున్నటువంటి ఉద్యోగులకు స్పెషల్ ఇన్సెంటివ్ ఇప్పించాలని కోరారు. ప్రధాన రహదారి నుండి జే.వి.ఆర్ ఓసి మెయిన్ గేట్ వరకు సెంట్రల్ లైటింగ్ , డివైడర్ తో కూడిన డబుల్ అప్రోచ్ రోడ్డు ఏర్పాటుకు కృషి చేయాలని యాజమాన్యాన్ని కోరారు.ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి గని మేనేజర్ నరసింహారావు స్పందిస్తూ తమపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జె.వి.ఆర్ ఓసి సంక్షేమ అధికారి దేవదాస్ , ఐ.ఎన్.టి.యు.సి నాయకులు , కార్యకర్తలు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో 25 న చెరుకూరి తోటలో వనభోజనాలు

**–నేషనల్ ఫౌండర్అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

కార్తీకమాస వనభోజనాలను ఖమ్మం జిల్లాలో చెరుకూరి తోటలో నవంబర్ 25వ తారీఖున సోమవారం రోజున ఏర్పాటు చేస్తున్నాము సఖి జాతీయ మహిళా మండలి సోదరీమణులు అందరూ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వివిధ కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.సఖి జాతీయ మహిళా మండలి వనభోజనాలు నిర్వహించడం ఇది రెండవ సంవత్సరము అని మహిళలందరూ తమ ఆనందాలను ,సంతోషాలను వ్యక్తం చేసుకుంటూ కలిసిమెలిసి ఉండే అద్భుతమైన రోజు కార్తీక మాస వనభోజనాలు కులాలకతీతంగా, మతాలకతీతంగా సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఆనందంగా ఉన్నదని ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాయల సంధ్య , అనికా గౌరీ, రణబోతుల ఉమా, కల్వకుంట్ల శాంతి, సిహెచ్ నాగమణి, రేణుక, సరోజిని, రమాదేవి, లక్ష్మి, సంగీత , ఉమా , చెరుకూరి రేణుక, శాంతి తదితరులు పాల్గొన్నారు

# సమాజ ప్రగతిని మార్చే శక్తి విద్యకు మాత్రమే సాధ్యం

**- అమెరికన్ విద్యావేత్త పౌల్ .**

**- విశ్వశాంతి విద్యార్థులతో పౌల్ ముఖాముఖి.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్**




సమాజ ప్రగతిని మార్చే శక్తి విద్యకు మాత్రమే సాధ్యమని, కొత్త విషయాలు దానికి నేర్చుకోటానికి విద్యార్థులకు ఇదే సరైన సమయమని అమెరికన్ విద్యావేత్త , ప్రముఖ న్యాయవాది , సమాజ సేవకులు పౌల్ అన్నారు.అమెరికాలో టెక్సాస్ రాష్ట్రానికి చెందిన పౌల్ శనివారం విశ్వశాంతి విద్యార్థులతో జరిగిన ముఖాముఖిలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉక్రెయిన్, రష్యా తదితర దేశాల్లో జరిగిన ఎడ్యుకేషనల్ సెమినార్స్ లో పాల్గొనడం జరిగిందన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన తాను కష్టపడి, ఇష్టపడి చదువుకోవడం ద్వారా 35 సంవత్సరాలు న్యాయవాదిగా , ఉపాధ్యాయుడిగా పనిచేసిన అనుభవం ఉందన్నారు. విద్యార్థులతో గడపటం తనకు ఇష్టమన్నారు. ఇతర దేశాల వారికి కూడా బోధన చేయడం జరిగిందన్నారు.అమెరికన్ ఎడ్యుకేషన్ సిస్టం, అమెరికన్ ట్రాఫిక్ సిస్టం, జీవన విధానం, తదితర అంశాలకు సంబంధించి విద్యార్థులు అడిగిన ప్రశ్నలను నివృత్తి చేశారు. అమెరికన్ ట్రాఫిక్ సిస్టం భారతదేశపు సిస్టానికి పూర్తి భిన్నంగా వివిధ రకాల రహదారులతో ఉంటుందన్నారు. గత 25 సంవత్సరాల్లో 35 సార్లు భారతదేశంలో పర్యటించి అనేక చారిత్రాత్మక ప్రదేశాలను సందర్శించడం జరిగిందన్నారు. విశ్వశాంతి యాజమాన్యం పసుపులేటి నాగేశ్వరరావు, నరు కుళ్ళ సత్యనారాయణ, అనువాదకులు జాన్ విల్సన్, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పౌలును సత్కరించారు.

# దేశంలోని ప్రజల హక్కులను హరిస్తున్న బీజేపీ ప్రభుత్వం..

## -26న సంయుక్త కిసాన్ మోర్చ నిరసనలు - అఖిల పక్షం

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి నవంబర్23)దేశంలోని ప్రజల హక్కులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం హరిస్తుందని ప్రజాసంఘాల నాయకులు విమర్శించారు.శనివారం సింగరేణిలోని సీపీఐ(ఎం)కార్యాలయంలో జరిగిన అఖిల పక్ష ప్రజాసంఘాల సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరావు,రైతు కూలీ సంఘం జిల్లాకార్యదర్శి వై.ప్రకాశ్, గుగులోత్ తేజానాయక్ లు మాట్లాడుతూ ప్రజలకు అందిచాల్సిన ఆహారం, ఆరోగ్యం, విద్యా ఉపాధి, ఉద్యోగ వంటి వాటిని విస్మరిస్తూ తన కారోరేట్ మిత్రులకు తాయిలాలతో సంతృప్తి పరుస్తుందన్నారు. పంటలు గిట్టుబాటు ధర అప్పులలో కూరక పోయిన రైతును రుణవిముక్తి చేయాలని రైతులు డిమాండ్ చేస్తే పట్టించుకోని మోడీ ప్రభుత్వం తన కార్పొరేట్ మిత్రులకు రూ.లక్షలకోట్లు రుణాలను మాఫీ చేసిందన్నారు. కనీస మద్దతు ధరను ఉత్పత్తి ఖర్చుకు 50శాతం కల్పించి నిర్ణయించాలని ప్రభుత్వం నియమించిన కమిటీలు పేర్కొన్న దానిని అనుసరించకుండా ధరను నిర్ణయించటంతో రైతులు నష్టపోతున్నారన్నారు.కార్మిక చట్టాలను 4 లేబర్‌కోడ్‌లు మార్పుచేసి కార్మికులతో వెట్టిచాకిరిని చట్ట బద్దం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ ప్రయివేటీకరణతో ప్రజలపై మరింత భారాలు పడబోతున్నాయని దీనిని అన్ని వర్గాల ప్రజలు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు జరపాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా రాక, రుణాల మాఫీ కాక రైతులు పెట్టుబడులకు అధిక వడ్డీలకు అప్పుచేస్తున్నారన్నారు. వానాకాలం, యాసంగి రైతు భరోసాలను వెంటనే విడుదల చేయాలన్నారు. భూ సేకరణలో పాలకులు అవలంభిస్తున్న నియంతృత్వ, దమనకాండను సహించేది లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతు,కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 26న జిల్లా కేంద్రంలో నిర్వహించే అందోళననుజయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు, వ్యకాస నాయకులు దాసరి మల్లయ్య, తలారి దేవప్రకాశ్, పీవోడబ్ల్యూ జిల్లా నాయకురాలు వై.జానకీ తదితరులు పాల్గొన్నారు.

---

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ RS ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



స్వేరోస్ నెట్వర్క్ ఫౌండర్ మాజీ గురుకులాల సెక్రటరీ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ 57వ జన్మదిన వేడుకలను తిరుమలాయపాలెం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. జ్ఞాన సమాజ నిర్మాణమే ధ్యేయంగా విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే లక్ష్యంతో అణగారిన పిల్లలకు విద్యా ప్రాముఖ్యతను తెలియజేసి చదువే ఆయుధంగా మలుచుకొని చదువుతోనే జీవితాలు బాగుపడతాయి అని ప్రతి ఒక్కరికీ విద్య అందాలి, ఎదగాలి, స్థిర పడాలనే నినాదంతో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విద్యార్థుల చదువుల కోసం స్థాపించిన సంస్థ స్వేరోస్ నెట్వర్క్ ని అన్నారు. ప్రవీణ్ కుమార్ సెక్రటరీగా ఉన్న కాలంలో విద్యార్థులకు ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకోవడం జరిగింది. ప్రజలకు సేవ చేసేందుకు VRS తీసుకొనీ ,రాజకీయాల్లోకి వచ్చాడు, కావున మనమందరం డా.ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ గారి నాయకత్వం ను బలపరచాలని నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల సంయుక్త కార్యదర్శి పోలపొంగు వెంకటేశ్వర్లు,గంట కృష్ణ, గుగ్గిల అశోక్, గద్దల మన్మధరావు, గద్దల విజయ్, కొమ్ము రాఘవులు, చిర్రా చిరంజీవి, నేలమర్రి బాబు, గద్దాల రామకృష్ణ, గద్దల ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు..

# విద్యతోపాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలి





**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీ , సంక్షేమ వసతి గృహాలు, అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న మధ్యాహ్న భోజనం విషయంలో పూర్తి నాణ్యత ఉండాలని జిల్లా స్పెషల్ ఆఫీసర్ సుమన్ చక్రవర్తి ఆదేశించారు. శనివారం ఆయన తిరుమలాయపాలెం మండల పరిధిలోని రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసివిద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థులకు అందిస్తున్న చదువు, భోజనం, అల్పాహారం, ఇతర సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అల్పాహారాన్ని తక్కువగా ఇస్తున్నారా , దోమల సమస్య ఉందా , దుప్పట్ల కొరత ఉందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు ,ఎట్టి పరిస్థితులలో మెనూ పాటించాలని, మెనూ ప్రకారం కాకుండా తగ్గించి భోజనం పెట్టిన ట్లయితే సంబంధితులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు అన్ని సక్రమంగా అందేలా చూడాలని సంబంధిత అధికారులకు తెలిపారు. బాగా కష్టపడి చదువుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు .అనంతరం పాఠశాల వంటగదిని తనిఖీ చేయడమే కాకుండా, శనివారం విద్యార్థులకు వడ్డించే ఆహార పదార్థాలను తనిఖీ చేసి మధ్యాహ్నం పూట విద్యార్థుల తో కలిసి భోజనం చేశారు కాగా ప్రభు త్వం ఇచ్చిన మెనూ ప్రకారమే అల్పాహారం, భోజనం వడ్డించాలని లేనట్ల యితే చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలలో తరగతి గదులు, టాయిలెట్స్ ని పరిశీలించారు, చిన్నచిన్న మరమ్మతులు వెంటనే చేపట్టాలని, ఆయన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం. తిరుమలాయ పా లెం మండలంలో 40 గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న గ్రామాల్లో మొత్తం 22 వేల 328 కుటుంబాలను గుర్తించగా ఇంటింటి కుటుంబ ఆన్లైన్ చేయించడం జరుగుతున తీరుని ఆయన తాసిల్దార్ పీవీ రామకృష్ణ. ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ తో కలిసి విజిట్ చేయడం జరిగింది.

# భారత్ నగర్ యువకులకు క్రీడా సామాగ్రి అందజేస్తున్న..ఎస్కె గౌసుద్దీన్

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్23)మండల కేంద్రంలోని భరత్ నగర్ కాలనీ పలువురు యువకులకు శనివారం బిఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ 6000 రూపాయల విలువైన షటిల్ కిట్లు,బ్యాట్లు క్రీడా సామాగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు మానసిక,శారీరక ఆరోగ్యానికి దోహదం చేస్తాయని,అందుకే గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో క్రీడా సామాగ్రిని అందజేశానన్నారు.తమపై అభిమానంతో క్రీడా సామాగ్రి అందజేసిన షేక్ గౌసుద్దీన్ కు ఈ సందర్భంగా యువకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎండి కలియుల్లా ఖాన్ చెవుల అనిల్ సద్దాం హుస్సేన్ అబ్దుల్ వహీద్ సోమందల నాగరాజు తడికమ్మల నరేష్ ఫిరోజ్ భరత్ నగర్ కాలనీ యువత తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్ గాంధీ కుమార్తె ప్రియాంక గాంధీ గెలుపు మెజార్టీ చరిత్రత్మకం

**-జారండ్ రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపు మార్పుకు నాంది**

**-మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల విజయోత్సవ ర్యాలీ**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు ఆధ్వర్యంలో వాయనాడ్ లో ప్రియాంక గాంధీ అత్యధిక మెజారిటీ తో గెలవడం తో పాటు జార?ండ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి నందుకు గాను నేలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ...జార?ండ్ లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఎన్నికల ఇంచార్జి గా ఉండి పార్టీ గెలుపునకు కృషి చేశారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంలో కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞత ధన్యవాదాలు తెలియజేశారు.జార?ండ్ లో బిజెపి ఓటమికి ప్రజా వ్యతిరేక విధానాలే కారణం అన్నారు.వాయనాడ్ లో ప్రియాంక గాంధీ కి వచ్చిన మెజార్టీ,గెలుపు చరిత్రత్మకం అన్నారు.చరిత్రలో ఇందిరాగాంధీ వలె ప్రియాంక గాంధీని ప్రజలు చూస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య,మార్కెట్ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు,మాజీ మార్కెట్ చైర్మన్ శాఖమూరి రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ,జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని,క ాంగ్రెస్ పార్టీ నాయకులు వంగవీటి నాగేశ్వరరావుగుడిబోయిన వెంకటేశ్వర్లు,ఈఊరి శ్రీనివాసరెడ్డి,లిక్కి వీరబాబు,వడ్డే జగన్, కడియాల నరేష్,మీసా నాగేశ్వరరావు,మేర కమలాకర్,బోయిన సాయి, నవీన్,యాకూబ్ షేక్,సైదా మెహబూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## గొల్లగూడెం వక్ఫ్ భూమిలో సర్వే : పెద్ద ఎత్తున తరలి వచ్చిన మహిళలు

ఖమ్మం (సూర్య బ్యూరో):



జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరంలో అంతర్భాగంగా ఉన్న గొల్లగూడెం వక్ఫ్ భూమి లో శనివారం సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా నగరం నలుమూలల నుండి సుమారు 500 మంది మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. రమణ పాలెం మండలం వెలుగుమట్ల రెవెన్యూ పరిధిలోని గొల్లగూడెం ప్రాంతంలో రాష్ట్ర మంత్రి , జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సర్వే తలపెడుతున్న నేపథ్యంలో ఖమ్మం జిల్లా పరిరక్షణ కొరకు ఏర్పాటుచేసిన ముస్లిం మహిళల అడ హక్ కమిటీ ఖానపురం హవేలి పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ కు ఈ సందర్భంగా పోలీస్ ప్రొటెక్షన్ ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని ముందస్తుగా సమర్పించింది. గతంలోనే తెలంగాణ రాష్ట్ర బోర్డు ప్లాట్లు చేసి లీజు రూపంలో పేద ముస్లిం మహిళలకు ఆర్డర్లు జారీ చేసి ఉన్నారని కాగా గెజిట్ సీరియల్ నెంబర్ 10696 ,లో ఈ భూమి సర్వే నెంబర్లు 397, 420, 421,422, 423 ,424, 425, 426, 427, 428, 429 ,431 ,432 . ముస్లిం మహిళల అడ్ హక్ కమిటీ అధ్యక్షురాలు షేక్. అఫ్జల్ బి , కార్యదర్శి షేక్. చాందిని , ఇస్మాయిల్ లు ఏం మేరకు వివరాలు వెల్లడిస్తూ , గత ముతవల్లిలు చేసిన అక్రమాల గురించి వెల్లడించారు. ఈ ముతవల్లిలు సర్వే సమయంలో వచ్చి , గొడవ చేసే ప్రమాదం ఉన్న నేపథ్యాన్ని పురస్కరించుకొని పోలీస్ ప్రొటక్షన్ ను కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాఫర్ , ఖాసీం భాయ్, షాహిద్ ,హుజురా బీ ,షాహిద్ ,అబ్దుల్ సత్తార్ ,గోరేమియా, షాహిన్ , తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం.......

**-రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**-కుటుంబ స్మార్ట్ కార్డు ద్వారానే ప్రభుత్వ పథకాల అమలు**

**-ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి**













**ఖమ్మం (సూర్య బ్యూరో):**

అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం మంత్రి పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులతో చేపట్టిన పలు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముందుగా తెల్దారుపల్లి గ్రామంలో 30 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్లు, మద్దులపల్లి గ్రామంలో 45 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్లు, స్మశాన వాటిక పనులకు, గుర్రాలపాడు గ్రామంలో 70 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత సంవత్సరం ఇదే సమయంలో ఎన్నికల ప్రచారంలో ఉన్నామని, మనం చూస్తుండగానే ఒక సంవత్సరం గడిచిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో మంచి స్థాయిలో తను ఉండటానికి కారణం ఈ ప్రాంత ప్రజలు అని అన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో కొన్ని అమలు చేశామని, చేయాల్సినవి ఇంకొన్ని ఉన్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు కోసం తానే మంత్రిగా ఉన్నానన్నారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం ఇందిరమ్మ కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, డిసెంబర్ మొదటి వారంలో గ్రామ సభలు నిర్వహించి దళారుల ప్రోద్బలం లేకుండా, ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేకుండా అర్హులకు పారదర్శకంగా ఇండ్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు. ప్రతి కుటుంబానికి స్మార్ట్ కార్డు అందిస్తామని, దీని ద్వారానే పేదలకు రేషన్, అర్హులకు వృద్ధాప్య పెన్షన్, ఆరోగ్యశ్రీ, గృహ జ్యోతి , 500 రూపాయల గ్యాస్ సిలిండర్, మొదలగు పథకాలు అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇ ఆర్ అండ్ బి హేమలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వ్యవసాయ శాఖ ఏడి సరిత, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, అధికారులు, పాల్గొన్నారు.

## చరిత్ర సృష్టించాలన్నా.... దాన్ని తిరగ రాయాలన్నా కాంగ్రెస్ తోనే సాధ్యం

**-ప్రియాంక గాంధీ గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేసిన తిరుమలాయపాలెం మండలం యువ నాయకులు గద్దల. సుధాకర్**

**-వయనాడ్ లో ప్రియాంక గాంధీ కి భారీ విజయం,-నా నానమ్మ ఇందిరా గాంధీ పోలికతో....**

**-నేత చీరలు ప్రచారకర్తగా మొదలైన ఆమె రాజకీయ ప్రయాణం, రాబోయే తరానికి ఆదర్శం**

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



కేరళ లో వయనాడ్ పార్లమెంట్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రియాంక గాంధీ ఘనవిజయం సాధించడం పట్ల తిరుమలాయపాలెం మండలం యువ నాయకులు గద్దల. సుధాకర్ హర్షం వ్యక్తం చేశారు మొదటి సారి ప్రత్యక్ష రాజకీయాల్లో ఆరెగంట్రం చేసిన ప్రియాంక గాంధీ అత్యధిక మెజరిటీతో విజయం సాధించడం పట్ల అక్కడి ప్రజలు గాంధీ కుటుంబం పట్ల, నెహ్రూ వారసత్వం పట్ల ఎంత విధేయత చూపుతున్నారో మరో మారు నిరూపితం అయిందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి న్యాయ బద్ధంగా గెలవలేదని ఆరోపించారు. దీనికి నిదర్శనమే ఎంతో విద్యా వంతులైన కేరళ ప్రజలు కాంగ్రెస్ కు అండగా ఉండటంతో తెలుస్తుందని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కు గాంధీ కుటుంబంతోనే సాధ్యం అని కేరళ ప్రజలు విశ్వసిస్తున్నారని తెలిపారు. ప్రియాంకా గాంధీ కి అత్యధిక మెజారిటీ ఇచ్చి గెలిపించిన వయనాడ్ ప్రజలకు తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## వసతి గృహాలలో సౌకర్యాల పై తనీఖీలు

**-జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి రవిబాబు**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలో జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి కె.రవిబాబు శనివారం ఆకస్మికంగా తనీఖీ చేశారు.జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ప్రభుత్వ హస్టల్స్, సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను ఆయన తనీఖీలు చేశారు. తొలుత సింగారెడ్డిపాలెం గురుకుల బాలికల పాఠశాలను సందర్శించారు.వంట గదులు,భోజనశాలలు, పారిశుద్ధ్యం ను పరిశీలించారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. త్రాగునీరు సరఫరా ఎలా ఉంది.ఏమైనా అసౌకర్యంగా ఉందా అని అడిగి తెలుసుకున్నారు. ప్రిన్సిపాల్, ఆధ్యాపకులును,సిబ్బంది ని పలు అంశాల పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాజేశ్వరపురం, చెరువుమాధారం, నేలకొండపల్లి లోని పలు వసతి గుహాలను పరిశీలించారు. సంక్షేమాధికారులకు పలు సూచనలు సలహాలు అందించారు. విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆయా వసతి గృహాలలో ఉన్న సౌకర్యాలు సమస్యలపై నివేదికను ఇవ్వనున్నట్లు తెలిపారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్.ఎం.పద్మావతి వరసతి గృహాల సంక్షేమ అధికారులు,ఎస్ డబ్ల్యూ ఓ రవూఫ్,బాలకృష్ణ, ఓదేలు తదితరులు పాల్గొన్నారు.